APTEL 2009/31957

# నీలగిరి వార్త

మన కోసం మన వార్త తెలుగు దినపత్రిక

neelagirivartha@gmail.com

ఏపీ & తెలంగాణ | ఎడిటర్ : గుంటోజు విష్ణుమూర్తి | శనివారం | 07-12-2024 | సంపుటి : 15 | సంచిక : 150 | పేజీలు : 12 | వెల : 5/- | అసోసియేట్ ఎడిటర్ : చెన్నూరి అన్వేష్




టిడిపి కూటమి,
వైకాపా దొందూదొందే

2లో

డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి




## విలేకరులు కావలెను!

ప్రజా సమస్యలను వెలుగులోకి తెస్తూ నిజాలను నిర్భయంగా చెబుతున్న 'నీలగిరివార్త' దినపత్రికకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లో విలేకరులు కావలెను. ఆసక్తి ఉన్న వారు 96765 49223 నంబర్‌లో సంప్రదించగలరు.

- ఎడిటర్, నీలగిరివార్త.


# ప్రజల రక్షణే లక్ష్యం కావాలి

- పోలీసు శాఖ వేడుకల్లో సీఎం రేవంత్ పిలుపు
- ప్రకృతి విపత్తులకు ప్రత్యేక వింగ్ ఏర్పాటు
- డ్రగ్స్ విక్రయాలపై ఉక్కుపాదం మోపాల్సిందే..
- పోలీసు శాఖకు పూర్తి స్వేచ్ఛ, బడ్జెట్ ఇస్తున్నాం..
- సైబర్ సెక్యూరిటీ వ్యవస్థ పటిష్టంగా ఉండాలి
- ప్రజా సేవకే ప్రాధాన్యమివ్వాలని సీఎం ఉద్బోధ

**నీలగిరివార్త - హైదరాబాద్ :**



సమాజంలో కొత్త పుంతలు తొక్కుతున్న నేరాలను అరికట్టడంలో సరికొత్త వ్యూహాలతో ముందుకు వెళ్లాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి రాష్ట్ర పోలీసు శాఖకు సూచించారు. సమాజాన్ని పట్టి పీడిస్తున్న సైబర్ క్రైమ్స్, డ్రగ్స్ మహమ్మారిని నిరోధించడానికి పోలీసు శాఖలో సుశిక్షితులైన వారితో ప్రత్యేక విభాగాలను ఏర్పాటు చేయాలని దిశానిర్దేశం చేశారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ గారి రాజ్యాంగ స్ఫూర్తిని, పోలీస్ రైజింగ్ డేను స్మరిస్తూ, ప్రజా సేవ కోసం ఎక్కువ సమయం విధి నిర్వహణలో ఉంటున్న హోంగార్డులకు ముఖ్యమంత్రి గారు ఈ సందర్భంగా పలు వరాలను ప్రకటించారు. ప్రజా పాలన – ప్రజా విజయోత్సవాలు కార్యక్రమాల్లో భాగంగా హోం శాఖ విజయాలపై నెక్లెస్ రోడ్డు హెచ్ఎండీఏ మైదానంలో నిర్వహించిన సదస్సులో ముఖ్యమంత్రి గారు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క గారితో కలిసి పాల్గొన్నారు. పోలీసు శాఖలోని వివిధ విభాగాలు, డాగ్ స్క్వాడ్‌లు ఇచ్చిన ప్రదర్శనలను తిలకించారు. ఆయా విభాగాలు వినియోగించే ఆయుధాలు, ఆధునిక సాంకేతిక పరిజ్ఞాన పరికరాలతో ఏర్పాటు చేసిన ప్రదర్శనను తిలకించారు. ట్రాఫిక్ అసిస్టెంట్స్‌గా నియమితులైన ట్రాన్స్‌జెండర్ అభ్యర్థులకు నియామక పత్రాలను అందించారు. అనంతరం ముఖ్యమంత్రి గారు సదస్సును ఉద్దేశించి ప్రసంగిస్తూ.. గంజాయి, ఇతర మాదక ద్రవ్యాలను నిరోధించడంలో కొంత ప్రగతి సాధించినప్పటికీ ప్రస్తుత చర్యలు సరిపోవు. మరింత కఠినంగా వ్యవహరించాల్సి ఉంది. డ్రగ్స్, సైబర్ క్రైమ్స్ వంటి కేసుల్లో న్యాయస్థానాల్లో కఠిన శిక్షలు పడే విధంగా స్పెషల్ ఫోర్స్‌ను ఏర్పాటు చేసి సుశిక్షితులైన అధికారులను నియమించాలి. ఈ కేసుల కోసం ఫాస్ట్‌ట్రాక్ కోర్టులను ఏర్పాటు చేసే అంశాన్ని పరిశీలిస్తున్నాం. హైదరాబాద్ నగరంలో ప్రధానంగా కాలుష్యం తగ్గించడం, ట్రాఫిక్ ను నియంత్రించాల్సిన అవసరం ఎంతో ఉంది. ట్రాఫిక్ సిగ్నల్స్ వద్ద ట్రాన్స్ జెండర్లు అడుక్కునే దృశ్యాలను గమనించి, వారు ఆత్మగౌరవంతో బతకడానికి, జనజీవన స్రవంతిలో చేర్చాలన్న ఉద్దేశంతో ట్రాఫిక్ అసిస్టెంట్స్‌గా విధుల్లోకి తీసుకోవడం జరిగింది. సమాజంలో వారు వివక్షకు గురికావొద్దు. విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోతున్న పోలీసు ఉన్నతోద్యోగులకు పరిహారం చెల్లిస్తున్నట్టుగానే, హోం గార్డులు ఎవరైనా ప్రమాదవ శాత్తు మరణిస్తే వారి కుటుంబానికి రూ. 5 లక్షల పరిహారం చెల్లించాలని నిర్ణయించాం. అలాగే, హోం గార్డులకు రోజుకు 921 రూపాయలు చెల్లిస్తుండగా, ఇకనుంచి 1000 రూపాయలకు పెంపు. వీక్లీ పరేడ్ అలవెన్స్ రూ.100 నుంచి రూ.200 కు పెంపు. ప్రభుత్వ ఉద్యోగులకు వైద్య సౌకర్యాలు అందుతున్నట్టుగా హోం గార్డులకు ఆ సౌకర్యాలు లేని కారణంగా వారి కుటుంబాలను రాజీవ్ ఆరోగ్యశ్రీ అమలు చేస్తాం. ఇవన్నీ జనవరి ఒకటి నుంచి అమలు చేస్తాం. పోలీసు పిల్లలు సైతం ఉన్నతమైన విద్యను అభ్యసించాలన్న లక్ష్యంతో నేషనల్ డిఫెన్స్ అకాడమీ, కేంద్రీయ విద్యాలయాలు, సైనిక్ స్కూళ్లకు తీసిపోకుండా వచ్చే విద్యా సంవత్సరం నుంచి 50 ఎకరాల్లో పోలీస్ స్కూల్ ప్రారంభిస్తున్నాం. ఎక్కడి నుంచి వచ్చారంటే పోలీస్

మిగతా 2వ పేజీలో...




# కాంగ్రెస్ కక్ష!

- కేసీఆర్ పాలనపై ప్రభుత్వ పెద్దల కక్షలు, కార్పణ్యాలు
- తెలంగాణ తల్లి రూపురేఖలు మార్చి విధ్వంసం
- కేసీఆర్ నిర్మించాడనే కోపంతో అంబేద్కర్ విగ్రహంపై నిర్లక్ష్యం
- కాకతీయ కళాతోరణంపై కుల వివక్ష
- చార్మినార్ ఆనవాళ్లను చెరిపేయాలనే కుట్రలు
- సర్కారు తీరుపై బీఆర్ఎస్ నేత దాసోజు ఘాటు విమర్శలు
- చివరగా భర్తృహరి శ్లోకం ఉటంకింపు

**బ్యూరోచీఫ్ - నీలగిరివార్త :**



బాబాసాహెబ్ విగ్రహాన్ని కేసీఆర్ నిర్మించాడనే కోపంతో అవమానం చేస్తున్నడు భారత రాజ్యాంగం మీద ప్రమాణం చేసి రాజ్యాంగబద్ధమైన కుర్చీలో కూర్చుని అధికారాన్ని అనుభవిస్తూ పై కక్షతో రాజ్యాంగ నిర్మాతకు చెందిన ప్రపంచంలోనే అతిపెద్ద విగ్రహానికి కనీసం దండ కూడా వేయకుండా అవమానించడం కనీసం ప్రజలను సందర్శించకుండా నియంత్రించడం ఘోర తప్పిదం. వ్యక్తులపై కోపంతో, చరిత్రను విధ్వంసం చేయాలనుకోవడం, దేశానికి తలమానికమైన నేతను అవమానించడం క్షమించరాని నేరం. రాజ్యాంగం ఇచ్చిన పదవులను అనుభవిస్తూ, రాజ్యాంగ నిర్మాతను అగౌరవపర్చడం ప్రభుత్వ మూర్ఖత్వానికి, అవివేకానికి, ఫ్యాక్షన్ మనస్తత్వానికి, అప్రజాస్వామిక, ఫ్యూడల్ నియంతృత్వ ధోరణులకు నిదర్శనం. భారతరత్న అంబేద్కర్‌కే ఈ దుస్థితి ఎదుర్కోవాల్సి వస్తే, సామాన్య జనం పరిస్థితి ఏమిటి? అన్న దాసోజు శ్రవణ్ ఈ ప్రభుత్వం అంబేద్కర్ విగ్రహాన్ని అవమానించడం, దళిత, గిరిజన, బహుజన వర్గాల పట్ల ప్రభుత్వ పెద్దలకున్న చిన్నచూపు స్పష్టమౌతుందని అన్నారు. కనీసం రాజ్యాంగ నిబద్ధత ఉండాల్సిన చీఫ్ సెక్రటరీ తదితర ఐఏఎస్, ఐపిఎస్ అధికారులు కూడా జరుగుతున్న ఘోరాన్ని సరిదిద్దక ప్రేక్షకపాత్ర పోషించడం శోచనీయం. పూర్వకాలంలో భారతదేశంపై విదేశీయులు దండయాత్రలు చేసి, దేవతావిగ్రహాలను విధ్వంసం చేసినట్లు, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అదేపంథాలోపయనిస్తూ తెలంగాణ చరిత్రపై దాడి చేస్తుండు, ఉద్యమ చిహ్నాలపై దాడి చేస్తుండు.

**చివరగా భర్తృహరి శ్లోకం..**

తివిరి యిసుమున తైలంబు దీయవచ్చు. దవిలి మృగతృష్ణలో నీరు ద్రావవచ్చు.తిరిగి కుందేటి కొమ్ము సాధింపవచ్చుచేరి మూర్ఖుల మనసు రంజింపరాదు. అని భర్తృహరి శ్లోకాన్ని వినిపించారు.

# హరీశ్‌రావుతో పోలీసుల ఓవరాక్షన్

- దురుసుగా మాట్లాడిన కానిస్టేబుల్
- కానిస్టేబుల్ వైఖరిపై హరీశ్‌రావు ఆగ్రహం
- చేసిన ఓవరాక్షన్ చాలు తమాషాలు చేస్తున్నారా?
- ఇక స్టేషన్‌కు నడవండి అంటూ అమర్యాదగా మాటలు, ప్రవర్తన

**బ్యూరోచీఫ్ - నీలగిరివార్త :**



ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి ఇంటి వద్ద పోలీసుల హడావుడిని ప్రశ్నించిన మాజీమంత్రి హరీశ్‌రావును అదుపులోకి తీసుకునే విషయంలో పోలీసుల అత్యుత్సాహం ప్రదర్శించారు. అక్కడ ఎలాంటి ఆందోళన జరగకున్నా, కార్యకర్తలు హడావుడి చేయకపోయినా పోలీసులు దూకుడుగా ప్రవర్తించారు. సాక్షాత్తూ ఓ కానిస్టేబుల్ హరీశ్‌రావు పట్ల దురుసుగా ప్రవర్తించాడు. చేసిన ఓవరాక్షన్ చాలు తమాషాలు చేస్తున్నారా? ఇప్పటి వరకు చేసింది చాలు. స్టేషన్‌కు నడవండి అంటూ అమర్యాదగా ప్రవర్తించాడు. అలా అనడం మర్యాదకాదని చెప్పాల్సిన సీఐ సైతం వారించకుండా చూస్తుండిపోయారు. కానిస్టేబుల్ వైఖరిపై హరీశ్‌రావు ఆగ్రహం వ్యక్తంచేశారు. ఓ కానిస్టేబుల్‌గా మీరు అలా మాట్లాడొచ్చా? మాజీ మంత్రినైన నన్ను ఇప్పటివరకు చేసింది చాలని అంటారా? ఇదేం విధానం? అంటూ ఆయన వైఖరిని తీవ్రంగా నిరసించారు. దీంతో పోలీసులకు హరీశ్‌రావుకు

మిగతా 2వ పేజీలో...




# 8న గులాబీ గుంపు మీటింగ్!

- పార్టీ శ్రేణులతో అధినేత కేసీఆర్ భేటీ
- బీఆర్ఎస్ అధికారిక ప్రకటన
- ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీతో సంయుక్త సమావేశం
- రాష్ట్రంలో పరిస్థితులు, అసెంబ్లీ సమావేశాలపై చర్చ

**బ్యూరోచీఫ్ - నీలగిరివార్త :**

తెలంగాణ మాజీ సీఎం కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు అధ్యక్షతన ఈనెల 08న కీలక సమావేశం నిర్వహించనున్నట్టు బీఆర్ఎస్ అధికారికంగా ప్రకటించింది. ఆదివారం రోజు మధ్యాహ్నం ఒంటి గంట నుంచి ఎర్రవెల్లిలోని వ్యవసాయ క్షేత్రంలో తమ పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్యేలతో సంయుక్త సమావేశం జరగనున్నట్టు తెలిపారు కేటీఆర్. రాష్ట్రంలో తాజా పరిస్థితులు అసెంబ్లీ, మండలి సమావేశాలపై కార్యచరణపై చర్చించనున్నట్టు సమాచారం. మరోవైపు ఈ సారి సమావేశాలకు కేసీఆర్ కూడా హాజరయ్యే అవకాశం కనిపిస్తోంది. కేసీఆర్ అసెంబ్లీకి హాజరైతే అసెంబ్లీలో వాదోపవాదనలు జరుగుతున్నాయి. ఇప్పటికే బీఆర్ఎస్, కాంగ్రెస్ మధ్య వాదోపవాదనలు నడుస్తున్నాయి. ఇక కేసీఆర్ కూడా ఎంట్రీ ఇస్తే రచ్చ రంబోలే అని చెప్పవచ్చు. అసెంబ్లీకి కేసీఆర్ హాజరవుతారా? లేదా అనేది ఎల్లుండి ఎర్రవల్లిలోని వ్యవసాయ క్షేత్రంలో జరిగే సమావేశంలో తెలువనుంది.



# రేవంత్ రెడ్డి చేస్తున్నది అదే తప్పు!

- ఆయన తీరు మాజీ సీఎం కేసీఆర్‌ను పోలినట్లుందని కొందరి విశ్లేషణ
- కలిసేందుకు వచ్చిన నేతలకు సమయం కేటాయించకపోవడం, అపాయింట్‌మెంట్ ఇవ్వకపోవడంతో పలువురు అసంతృప్తి

**చెన్నూరిఅన్వేషి, బ్యూరోచీఫ్ - నీలగిరివార్త :**

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రిగా తన తొలి ఏడాదిని పూర్తి చేసుకున్నారు. ఈ సందర్భంగా నిర్వహించి న విజయోత్సవాలు రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారాయి. అయితే, ఆయన పాలనలో ఇటీవల కొన్ని మార్పులు కనిపిస్తున్నాయనే విమర్శలు వినిపిస్తున్నాయి. ముఖ్యంగా ఆయన తీరు తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌ను పోలి ఉందని కొందరు విశ్లేషిస్తున్నారు. కేసీఆర్ అధికారంలో ఉన్నప్పుడు అందుబాటులో లేకపోవడం, పార్టీ నేతలతో సరైన కమ్యూనికేషన్ లేకపోవడం వంటి

మిగతా 2వ పేజీలో...




# ఒక్క పింఛన్ ఇచ్చారా? ఒక్క రేషన్ కార్డు ఇచ్చారా?

- ప్రభుత్వానికి సంబరాలు ఎందుకు!
- ఒక్క ఇల్లు కూడా ఇవ్వని కాంగ్రెస్ సర్కారు
- ఏడాది పాలన పూర్తిగా విఫలం
- రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టేసింది
- ప్రతిపక్షాలను తిట్టడం తప్ప చేసింది శూన్యం

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి - నీలగిరివార్త:**

ఏడాది రేవంత్ రెడ్డి ప్రభుత్వ వైఫల్యాల పై కామారెడ్డిలో బైక్ ర్యాలీ సందర్భంగా బీజేపీ నాయకులు. బీజేపీ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు కామారెడ్డి నియోజకవర్గ పరిధిలోని బీజేపీ కార్యకర్తలు ఏడాది రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ పట్టణంలోని పురవిధుల గుండా బైక్ ర్యాలీ నిర్వహించడం జరిగింది. సిఎస్ఐ గ్రౌండ్ నుండి ప్రారంభం అయిన బైక్ ర్యాలీ కొత్త బస్ స్టాండు, నిజాం సాగర్ చౌరస్తా, కమాన్, స్టేషన్ రోడ్, పొట్టి శ్రీరాములు విగ్రహం,జేపిఎన్ విగ్రహం, పాంచ్ చౌరస్తా, పెద్ద బజార్ మీదుగా దేవునిపల్లి వరకు కొనసాగింది. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ 6 గ్యారెంటీలు అని చెప్పి అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం 66 అబద్ధపు మాటలతో పబ్బం గడుపుతుంది తప్ప ప్రజాపాలన చేయటం లేదనీ అన్నారు. అధికారంలోకి వచ్చిన నాటి నుండి కొత్తగా ఒక్క పించన్, ఒక్క రేషన్ కార్డు ఇవ్వని ప్రభుత్వానికి సంబరాలు ఎందుకు అని ప్రశ్నించారు. ఒక్క లబ్దిదారుడికి కూడా సొంత ఇంటి కళ నెరవేర్చని కాంగ్రెస్ ప్రభుత్వం



ఇందిరమ్మ పాలన అంటే ఇదేనా నమూనా అని ప్రశ్నించారు. ఏడాది పాలన పూర్తిగా విఫలం అయ్యింది అని, రాష్ట్రాన్ని అప్పుల ఊబి లోకి నెట్టేసిందనీ అన్నారు. ప్రతిపక్షాలను తిట్టడం తప్ప యాడాది కాలంగా రేవంత్ రెడ్డి చేసింది యేమి లేదనీ అన్నారు.

NEELAGIRI VARTHA TELUGU DAILY
neelagirivartha@gmail.com
నీలగిరి వార్త
తెలుగు దిన పత్రిక
మన కోసం మన వార్త
తెలంగాణ ఉమ్మడి జిల్లాలు
శనివారం
7 -12-2024




# భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 68వ వర్ధంతి



పెద్ద దోర్నాల నీలగిరి వార్త డిసెంబర్ 6.

ఎర్రగొండపాలెం నియోజకవర్గ ఎమ్మెల్యే తాటిపర్తి. చంద్రశేఖర్ ఆదేశాల మేరకు మండల కేంద్రమైన పెద్ద దోర్నాలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 68వ వర్ధంతిని వైసీపీ నాయకులు, వైసిపి మండల కన్వీనర్ గంట వెంకటరమణారెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. పెద్ద దోర్నాలలోని నటరాజ్ సెంటర్ కూడలి డివైడర్ పై ఉన్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి గంట వెంకటరమణారెడ్డి, వైసీపీ నాయకులు కార్యకర్తలు పూలమాలు వేసిఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భం గా వైసీపీ మండల కన్వీనర్ గంట వెంకట రమణారెడ్డి మాట్లాడుతూ ప్రజాస్వామిక హక్కుల కోసం తన జీవితాన్ని అంకితం చేసిన మహానీయుడు అంబేద్కర్ అన్నారు. భారత భారత దేశ ఔన్నత్యాని, ప్రజాస్వామ్య స్ఫూర్తిని, మహొన్నత, కీర్తి శిఖరం భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 68వ వర్ధంతిని ఘనంగా జరుపుకున్నామన్నారు. ఈ కార్యక్రమంలోఒంటేరు. నాగేశ్వరరావు, చిన్న గుడిపాడు సర్పంచ్ వల్లభనేని. పవన్ కుమార్, కటకానపల్లె సర్పంచ్ పిక్కిలి కాశీ రావు, సచివాలయ %శీ% కన్వీనర్ గుండారెడ్డి రమణారెడ్డి, ఎస్సీ ఎస్టీ సెల్ నాయకులు గొనావత్.లాల్ నాయక్ , దుండేటి కృష్ణారెడ్డి, అమ్మిరెడ్డి లక్ష్మిరెడ్డి, గోలమారి రాజశేఖర్ రెడ్డి, పల్లా మల్లికార్జున, సింగ నాగేశ్వరరావు, అబ్రహం, కో డి. ఏసేపు,డేవిడ్, మండ్ల. వెంకటేశ్వర్లు, వైయస్ఆర్ సీపీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్ ఆర్ ఈజీఎస్, నిధులతో ఇందిరా నగర్ 4వ లైన్‌లో సిమెంట్ రోడ్డుకు శంకుస్థాపన



పెద్ద దోర్నాల నీలగిరి వార్త డిసెంబర్ 6.

మండల కేంద్రమైన పెద్దదోర్నాలోని ఇందిరానగర్ 4 వ లైన్ లో ఎన్ఆర్ ఈజీఎస్10 లక్షల రూపాయల నిధులతో సిమెంట్ రోడ్డు కు తెలుగుదేశం పార్టీ మైనార్టీ నాయకులు షేక్ మంజూర్ శుక్రవారం కొబ్బరి కాయ కొట్టి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా షేక్.మంజూర్ మాట్లాడుతూ దోర్నాల పట్నం లోని ఇందిరానగర్4వ లైన్లో30 సంవత్సరాల నుండి ఇందిరానగర్ లో నివాసం ఉంటున్నారని అన్నారు. ఇప్పటివరకు సిసి రోడ్డు లేక ప్రజలు అనేక అవస్థలు పడు తున్నారు. కూటమి ప్రభుత్వం రావడంతో సిమెం ట్ రోడ్లు మంజూరు చేసిం దన్నారు. ప్రతి గ్రామ ములో సిమెంట్ రోడ్లు నిర్మిస్తున్నామన్నారు. పది లక్షల రూపాయలతో150 మీటర్ల మేరకు సిమెంట్ రోడ్లు నిర్మాణానికిశంకుస్థాపన చేసామన్నారు. సిమెంట్ రోడ్డు పనులు వెంటనే ప్రారంభి స్తామని తెలిపారు.సిమెంట్ రోడ్లు మంజూరు చేసినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా. చంద్ర బాబు నాయుడుకు, మంత్రి నారా. లోకేష్ కు,ఎ రీ క్షన్ బాబుకు , కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో షేక్. మంజూర్, పోలా బాబు,జిలాని, మక్బూల్, కాసిం,జాఫర్,రంగయ్య, ఖాదర్ భాషా, తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు,అభిమానులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ కార్యాలయంలో ప్రధానమంత్రి ఫసల్ బీమా పథకం, పోస్టర్,గోడపత్రాలను, కరపత్రాలను పంపిణీ




పెద్ద దోర్నాల నీలగిరి వార్త డిసెంబర్ 6.

పెద్ద దోర్నాల మండల వ్యవసాయ అధికారి కార్యాలయం నందు ప్రధానమంత్రి ఫసల్ బీమా పథకం, ర బి 2024 సంబంధించిన గోడ పత్రాలను, పోస్టర్స్, కర్ర పత్రాలను, ఐ సి ఐ సి ఐ ఇన్సూరెన్స్ కంపెనీ ప్రతినిధి ద్వారా మండలంలోని 12 రైతు సేవా కేంద్రాలకు శుక్రవారం పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి డి. జవహర్ లాల్ నాయక్ మాట్లాడుతూ రబి, 2024లోసాగుచేసిన మినుము, జొన్న, మొక్కజొన్న,వ రి, ఎండుమిర్చి, శనగ,పంటలకు, పంటల భీమా పథకము రైతులు సి ఎస్ సి సెంటర్ నందు నమో చేసుకోవాలని రైతులను కోరారు. 15-12-2024 ఆఖరి తేదీ కాబట్టి పంటలు వేసిన రైతులందరూ తప్పనిసరిగా పంటల భీమా చేసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో, వ్యవసాయ శాఖ సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# నల్లగుంట్ల గ్రామంలో రెవెన్యూ సదస్సు




పెద్ద దోర్నాల నీలగిరి వార్త డిసెంబర్ 6.

ప్రకాశం జిల్లా, పెద్ద దోర్నాల మండలంలోని నల్లగుంట్ల గ్రామపంచాయతీ, నల్లగుంట్ల గ్రామంలో రెవెన్యూ సదస్సు పెద్ద దోర్నాల తాసిల్దార్ కిన్నెర. శాంతి అధ్యక్షతన శుక్రవారం జరిగింది. రెవెన్యూ సదస్సుకు ముఖ్య అతిధి గా పాల్గొన్న నోడల్ ఆఫీసర్ కే. గౌస్ బాషా మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా. చంద్రబాబు ఆదేశాల మేరకు గ్రామాలలో రెవిన్యూ సదస్సులు నిర్వహిస్తున్నామన్నారు. భూ సమస్యలను పరిష్కరించడం కోసమే ఈ సదస్సులు నిర్వహిస్తున్నామన్నారు గ్రామంలోని రైతులు ప్రజలందరూ ఈ సదస్సును సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ రెవెన్యూ సదస్సుకు 11 అర్జీలు భూ సమస్యలపై రావడం జరిగిందన్నారు. ఈ సమస్యలను ఉన్నత అధికారులు దృష్టి తీసుకువెళ్లి పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ ఆర్.సాలమ్మ, మండల సర్వే వై. సురేష్ కుమార్, గ్రామ రెవెన్యూ అధికారి, విలేజ్ సర్వేయర్, సచివాలయ సిబ్బంది, రైతులు ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# బాబాసాహెబ్ అంబేద్కర్ 68వ వర్ధంతి చిత్రపటాలు అందజేత





ఎమ్మిగనూరు నీలగిరి వార్త (6 డిసెంబర్)

జి మనోహర్ పిఏఈఎస్ ఆధ్వర్యంలో ఎమ్మిగనూరు మండలం కలగొట్ల గ్రామంలోని అంబేద్కర్ విగ్రహానికి డా"మల్లెల ఆల్ ఫ్రెడ్ రాజు మల్లెల గ్రూప్ అధినేత డా"కమల గణేష్ పౌర హక్కుల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు దళిత రచయితల సంఘం వ్యవస్థాపకులు ఆరెకంటి భాస్కర్ బీ సీ బతకన్న బీసీ సంఘం పూలే అంబేద్కర్ ఎడ్యుకేషనల్ సొసైటీ డైరెక్టర్ యు రాము సింగనేటి నరసన్న ప్రతిభ భారతి వ్యవస్థాపక అధ్యక్షులు సర్పంచ్ అబ్రహం పూలమాలలు వేసి ఘనమైన నివాళులర్పించారు వారు మాట్లాడుతూ భీంరావ్ రాంజీ అంబేద్కర్ డా బాబాసాహెబ్ అంబేద్కర్‌గా సుపరిచితుడు 1891 ఏప్రిల్ 14 ,1956 డిసెంబరు 6 ప్రముఖ భారతీయ న్యాయవాది, ఆర్థిక శాస్త్రవేత్త, రాజకీయ నేత, సంఘ సంస్కర్త. ఇతను అంటరానితనం, కుల నిర్మూలన కోసం ఎంతో కృషి చేశాడు. అతను స్వతంత్ర భారతదేశపు మొట్టమొదటి కేంద్ర న్యాయశాఖ మంత్రి, రాజ్యాంగ శిల్పి మత స్వేచ్ఛ, అంటరానితనం నిర్మూలన అన్ని రకాల వివక్షలను చట్టవిరుద్ధం చేయడంతో సహా వ్యక్తిగత పౌరులకు విస్తృతమైన పౌర స్వేచ్ఛలకు భారత రాజ్యాంగం హామీలు రక్షణలను అందిస్తుంది. మహిళలకు విస్తృతమైన ఆర్థిక సామాజిక హక్కుల కోసం వాదించిన మంత్రులలో అంబేద్కర్ ఒకరు షెడ్యూల్డ్ కులాలు షెడ్యూల్డ్ తెగలు ఇతర వెనుకబడిన తరగతుల సభ్యులకు సివిల్ సర్వీసెస్ పాఠశాలలు మరియు కళాశాలలలో ఉద్యోగాల రిజర్వేషన్ల వ్యవస్థను ప్రవేశపెట్టడానికి అసెంబ్లీ మద్దతును గెలుచుకున్నారు నిశ్చయాత్మక చర్యకు సమానమైన వ్యవస్థ ఈ చర్యల ద్వారా భారతదేశంలోని అణగారిన వర్గాలకు సామాజిక ఆర్థిక అసమానతలు అవకాశాల కొరతను నిర్మూలించాలని తన పోరాటాన్ని ముందు నడిపించారని ఒక మనిషికి ఒకే విలువ ఒక ఓటు హక్కును 1932లో సాధించిన ఘనత బాబాసాహెబ్ అంబేద్కర్ మాట్లాడారు .ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు యువరాజు మహానంది మితిన్ రవి ప్రవీణ్ కృష్ణ గ్రామ పెద్దలు మహిళలు పాల్గొన్నారు.

# ఘనంగా బాబా సాహెబ్ అంబేద్కర్ 68వ వర్ధంతి


పెద్ద దోర్నాల నీలగిరి వార్త డిసెంబర్ 6.



బాబా సాహెబ్ అంబేద్కర్, ఆలోచన విధానాలే ఈ దేశానికి శరణ్యమని, ఆ మహనీయుని స్మరించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అనిపెద్ద దోర్నాల మండల తెలుగుదేశం పార్టీ కన్వీనర్ ఏరువ మల్లికార్జున్ రెడ్డిఅన్నారు.డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతిని పురస్కరించుకొని దోర్నాల నటరాజ్ సెంటర్ డివైడ్ పై ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి శుక్రవారం నివాళులర్పించారు. ఈ సందర్భంగాఏరువ. మల్లికార్జున్ రెడ్డి,జి. గాలయ్య నాయక్,రిటైర్డ్ ఎంప్లాయిస్ అధ్యక్షుడు దోర్నాల, మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత అట్టడుగు వర్గాల భాగ్య విధాత, యావత్ జాతికి నిత్య స్ఫూర్తి ప్రదాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా మహనీయుడికి ఘన నివాళులు అర్పించడం, ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు.ప్రపంచంలో అత్యున్నత రాజ్యాంగాన్ని రచించి భారతదేశానికి అందించిన గొప్ప మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని కొనియాడారు. అంబేద్కర్ చరిత్ర నిలిచి పోయారన్నారు. ఆయన బాటలో మనం అందరము, నడవాలనిఅన్నారు. రాజ్యాంగంలో మనకోసం పొందుపరిచిన చట్టాలు, ప్రాథమిక హక్కులు, విధులు ప్రతి ఒక్క తెలుసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి కన్వెనర్ ఏరువ. మల్లి కార్జునరెడ్డి, జి. గాలయ్యనాయక్, రిటైర్డ్ ఎంప్లాయిస్ అధ్య క్షులు దోర్నాల, కటికల. దానం, సింగ బూసి,టిడిపి నాయకులు, కార్యకర్తలు అభిమానులు,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప స్వామి దేవాలయంలో అయ్యప్ప స్వాముల పడిపూజ





పెద్ద దోర్నాల నీలగిరి వార్త డిసెంబర్ 6.

ప్రకాశం జిల్లా, పెద్ద దోర్నాల మండలం, శ్రీశైలం వెళ్లే రహదారిలో వెలసిన హరిహర పుత్రుడు అయ్యప్ప స్వామి దేవాలయంలో ఈ పూరి సుబ్బారావు ఆధ్వర్యంలో ఘనంగా పడిపూజ కార్యక్రమం జరిగింది.ఆలయ ప్రధాన అర్చకులు మల్లికార్జున శర్మ వేదమంత్రాలతో గణపతి పూజ, సుబ్రహ్మణ్యస్వామిపూజ, అయ్యప్ప స్వామి పూజ లు నిర్వహించారు. పంచలోహము అయ్యప్ప స్వామి విగ్రహానికి అభిషేకాలు బి రాంప్రసాద్ శర్మనిర్వహించారు. కుంకుమ, పసుపు, గంధంలతో ఘనంగా అభిషేకం చేశారు. ధనాభిషేకం, వివిధ రకాల పండ్ల భిషేకం, బస్మాభిషేకం, నారికేలాభిషేకం, ఘనంగా నిర్వహించారు. వినుకొండ వాసులొచ్చే అయ్యప్ప స్వామి ఆలయంలో పాటకచేరితో అయ్యప్ప స్వామి భక్తి గీతాలతో ఆలయ ప్రాంగణము మారు మోగింది. స్వామి శరణమయ్యప్ప, శరణం అంటూ అయ్యప్ప స్వామి మాలాధనంలో ఉన్న అయ్యప్ప స్వామి భక్తులు హరిహరపుత్ర అయ్యప్ప స్వామి, పాలాభిషేకం అయ్యప్ప స్వామికి, అంటూ భక్తి భావముతో అయ్యప్ప స్వామిని భక్తిశ్రద్ధలతో పూజించారు. అయ్యప్ప స్వామి దేవాలయ ప్రాంగణమంతా అయ్యప్ప స్వామి పాటలతో మారు మోగింది. ఈ కార్యక్రమంలో గురు స్వామి పొట్టి. సాంబశివరావు స్వామి, పండు స్వామి, అయ్యప్ప స్వాములుతదితరులు పాల్గొన్నారు.

# భూ తగాదాలు కారణం.. గత ప్రభుత్వం చేసిన తప్పిదమే..!

### భూ సమస్య పరిష్కారంకు రెవెన్యూ సదస్సులు

### రెవెన్యూ సదస్సు కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి





ఎమ్మిగనూరు నీలగిరి వార్త (6 డిసెంబర్)

భూ తగాదాలు కారణం గత వైసీపీ ప్రభుత్వం చేసిన తప్పిదాల వల్ల ప్రజలు నరకయాతన పడ్డారని ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయ నాగేశ్వర్ రెడ్డి అన్నారు. ఎమ్మిగనూరు మండలం గుడికల్లు గ్రామంలో రెవెన్యూ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే బీవీ తోపాటు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయ నాగేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం అని, రైతులు సామాన్య ప్రజలు ఎదుర్కొంటున్న భూ సమస్యలు పరిష్కారంకు ఈ రెవెన్యూ సదస్సులు పెట్టడం జరిగిందన్నారు. దీని ద్వారా భూ సమస్యలు పరిష్కారం సులభం అవుతాయన్నారు. దీన్ని ప్రజలు రైతులు అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అలాగే అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి రేషన్‌కార్డులుకూడామంజూరు అవుతాయని తెలిపారు.

# మాటలతో కాదు చేతలతో అభివృద్ధి చేసి చూపిస్తా: షబ్బీర్ అలీ

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

కామారెడ్డి పట్టణ కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించిన ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వెల్ఫేర్ వర్గాల ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్. ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ కామారెడ్డి అభివృద్ధికి 27 కోట్ల రూపాయలు ముఖ్యమంత్రి తో ప్రత్యేకంగా మాట్లాడి నిధులు మంజూరు చేయించాను. పట్టణంలోని ఇందిరా గాంధీ స్టేడియం ఆధునీకరణ కోసం 8 కోట్ల రూపాయలు పట్టణ అభివృద్ధి కోసం టి.యు.ఎఫ్.ఐ.డి.సీ. నిధులు 12 కోట్లు ప్రత్యేకంగా టి.యు.ఎఫ్.ఐ.డి.సీ. 3.5. కోట్లు గ్రామీణ అభివృద్ధి కొరకు 4:50 కోట్లు ఏం.జి.యన్.ఆర్.ఈ.జి.ఏస్.నిధులు సీసీ రోడ్ల గురించి మంజూరు చేయించాను. నేను మాటలతో అభివృద్ధి చేయను చేతలతో అభివృద్ధి చేసి చూపిస్తా రాష్ట్ర ప్రభుత్వం ఒక సంవత్సర కాలంలో 55 వేల ఉద్యోగాలు ఇచ్చాం ఇంకో 50,000 ఉద్యోగాలు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నాం. బిజెపి నాయకులు మాటలు చెబుతారు గాని అభివృద్ధి చేయరు. ప్రధాని నరేంద్ర మోడీ సంవత్సరానికి 2కోట్ల ఉద్యోగాలు ఇస్తానని ఎన్ని ఇచ్చాడు ప్రతి ఖాతాలో 15 లక్షలు నల్లధనం వేస్తానని ఎంతమందికి వేశాడు దేశాన్ని దోపిడీ చేసి పారిపోయిన ఎగవేతదారులను దేశానికి తిరిగి తెప్పిస్తానని ఎంతమందిని తీసుకొచ్చావు దేశాన్ని దోచి ఆదాని, అంబానీలకు పెడుతున్నావ్ ప్రపంచం మొత్తం అదాని డిఫాల్ట్ ర్ అంటుంటే నీవు నోరు ఎందుకు మెదపడం లేదు.బిఆర్ఎస్ ప్రభుత్వం మిగులు రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రాన్నిగా మార్చి 8 లక్షల కోట్లు అప్పు చేశారు. శుక్రవారం రైతులకు రుణమాఫీ కాలేదు అంటూ గగ్గోలు పెడుతున్నారు.మీరు అధికారంలో ఉన్నప్పుడు 10 సంవత్సరాల్లో రుణమాఫీ ఎంత చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఒకే దఫా రెండు లక్షల రుణమాఫీ చేసి 21వేల కోట్లు రైతులకు రుణమాఫీ చేసాం మిగతా వారికి కూడా చేస్తాంసంక్రాంతి కి రైతు భరోసా కూడా అందజేస్తాం ప్రభుత్వం నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇల్లును సాంక్షన్ చేసింది రాష్ట్రం మొత్తం



25 లక్షల నిరుపేదలకు ఇల్లు అందిస్తున్నముదా నికోసం 12వేల 500 కోట్లు నిధులు విడుదల చేస్తున్నాందా నికోసం ప్రత్యేకమైన యాప్ ను విడుదల చేసి దాంట్లోనే అందరూ అప్లై చేసు కోవాలి కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వం ఆరు గ్యారెంటీల్లో అన్ని అమలు చేసాం. ఎన్నికల్లో హామీ ఇచ్చిన దానికంటే ఎక్కువగానే అమలు చేసాం.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలతో ఘన నివాళులు



ఎల్కతుర్తి మండలం నీలగిరి వార్త ప్రతినిధి

ఎల్కతుర్తి మండల కేంద్రంలో బాబాసాహెబ్ భారతరత్న భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలతో ఘన నివాళులు.. జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి శనిగర వెంకటేశ్. సీనియర్ కాంగ్రెస్ నాయకులు తంగళ్ళపల్లి కొమురయ్య. ఎల్కతుర్తి కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు శీలం అనిల్ కుమార్ కోతుల నడుమ కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు ఎర్రోళ్ల శ్రావణ్ కుమార్ ఇందిరానగర్ కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు అంబాల రమేష్. అంబేద్కర్ సంఘం జిల్లా నాయకులు నేరెళ్ల దామోదర్ బి ఎస్ పి ప్రశాంత్. కాంగ్రెస్ నాయకులు ఎర్రోళ్ల రాజేష్ జీవన్ హుస్నాబాద్ అసెంబ్లీ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శనిగరపు సాహూ.

## అంబేద్కర్ గారి ఆశయాలను ముందుకు తీసుకెళ్తావ్

### మహనీయుల జయంతి ఉత్సవ కమిటీ చైర్మన్ మాట్ల వెంకటస్వామి



భీమదేవరపల్లి మండల్ నీలగిరి వార్త న్యూస్ :

హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ లో శుక్రవారం రోజున బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది .ఈ సమావేశంలో పలువురు వ్యక్తులు ఆయన గురించి గౌరవ ప్రదాయంగా మాట్లాడుతూ దేశానికి స్వతంత్రం వచ్చి 75 ఏళ్లు గడిచినప్పటికీ దళితులపై ఇంకా వివక్ష అంటరానితనం కొనసాగడం దురదృష్టకరం అనిభారత రాజ్యాంగంలో దళితులతో పాటు భారతీయుడికి అంతరాలు అంతరాలు లేనటువంటి హక్కులను కల్పించిన దార్శనీకుడు అంబేద్కర్. 1947 నుండి 1947 నుండి 2024 వరకు మంది 14 మంది ప్రధాన మంత్రులు పరిపాలిస్తే అందులో ఉన్నంత వర్గాలకు చెందిన వారే ఏ ఒక్కరు కూడా దళితులు లేరు అయినప్పటికీ బాబాసాహెబ్ అంబేద్కర్ను దళితుల వాడిగా ముద్ర వేయడం దుర్మార్గమైన ఆలోచన ఆర్థిక రాజకీయ సామాజిక సమానత్వం కోసం ప్రతి భారతీయుడికి ఒక వరము లాంటిది. భారత జాతీయ ఉద్యమ నాయకులు భారత జాతి ఉద్యమ నాయకుడలు ఓటు హక్కు కోసం దేశానికి పన్ను కట్టే కుటుంబాలు.100 ఎకరాలు పైబడిన కుటుంబాలు. ఉన్నత చదువు కలిగిన కుటుంబాలు మాత్రమే నిర్ణయం చేస్తే బాబాసాహెబ్ అంబేద్కర్ ఈ దేశంలో పుట్టి 18 సంవత్సరాలు నిండిన ప్రతి భారతీయునికి ఓటు హక్కు ఉండాలని వాదించిన ఘనుడు అంబేద్కర్ . అయినా ముందు చూపుతోనే ఈ దేశంలో ఈ దేశంలో పార్లమెంటరీ ప్రజాస్వామ్య వ్యవస్థ ఘనంగా వర్ధిల్లుతున్నది. అందుకే అంబేద్కర్ అందరివాడు అంబేద్కర్ ఆలోచనను ముందుకు తీసుకెళుతూ భారత రాజ్యాంగాన్ని పాలకులు పాటిస్తే ఈ దేశం ఈ దేశం ప్రపంచంలో అగ్రగానిగా ముందు వరుసలో ఉన్నామంటే ఆయనే మార్గదర్శి అని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ఒడితలసతీష్ కుమార్ హన్మకొండ జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ మారేపల్లి సుధీర్ కుమార్ %ూనూ% భీమదేవరపల్లి పోలీస్ సాయిబాబు కాంగ్రెస్ పార్టీ భీమదేరుపల్లి మండల అధ్యక్షులు ఐలయ్య ఊస కోయిల ప్రకాష్ కాంగ్రెస్ నాయకులు కొలువురి రాజు జేఏసీ చైర్మన్ ద్యాగాల సారయ్య సార్ %ఎతీజూం% నాయకులు రేణికుట్ల బిక్షపతి టిఆర్ఎస్ మండల అధ్యక్షులు మండల సురేందర్ టిఆర్ఎస్ నాయకులు అశోక్ టిఆర్ఎస్ ముల్కనూర్ గ్రామ శాఖ అధ్యక్షులు శనిగరం సదానందం అంబేద్కర్ సంఘ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెప్పాలా ప్రకాష్ అంబేద్కర్ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కండే సుధాకర్ తూముల సదానందం తాళ్ల పెల్లి ఐలయ్య కొమ్ముల రవీందర్ అంబాల చక్రపాణి కాంగ్రెస్ నాయకులు గజ్జల రమేష్ బొల్లంపల్లి కాంతారావు సిద్ధమల్ల రమేష్ కాంగ్రెస్ నాయకులు మాడుగుల సంపత్ పాల్గొన్నారు.

## డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 68వ వర్ధంతి



ఎల్కతుర్తి మండలం నీలగిరి వార్తా ప్రతినిధి

ఎల్కతుర్తి మండల కేంద్రంలో మనీయుల జయంతి ఉత్సవాల కమిటీ ఆధ్వర్యంలో ప్రపంచ మేధావి %ణతీ%. బాబా సాహెబ్ అంబేద్కర్ గారి 68 వ వర్ధంతి ని ఘనంగా నిర్వహించడం జరిగింది, ఈ సందర్భంగా జయంతి ఉత్సావాలా కమిటీ చైర్మన్ నార్లగిరి శ్రీనివాస్ గారు మాట్లాడుతూ %ణతీ% బాబా సాహెబ్ అంబేద్కర్ గారు తన చివరి శ్వాస వరకు బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసమే కృషి చేసారు, అని చెప్పారు, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా తెలంగాణా అంబేద్కర్ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మేకల చేరలు,హనుమకొండ జిల్లా కో కన్వినర్ సాతురి రాజమౌళి మరియు మండల అధ్యక్షులు అంబాల ఆర్య రాజు, పాక రమేష్,గ్రామ అధ్యక్షులు అంబాల సుమన్, హుస్నాబాద్ నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి గొర్రె థామస్, దామెర గ్రామ అధ్యక్షులు శ్రీనివాస్, మరియు సీనియర్ నాయకులు సాతురి వెంకన్న, సాతురి చంద్రమౌళి, జూపాక జడ్సన్,ఎర్ర ప్రకాష్, రేణుకుంట్ల సాంబయ్య,గొర్రె శ్రీనివాస్ బొంకురి కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి

### నవాబుపేట్ కాంగ్రెస్ పార్టీ నాయకులు

నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి
నవాబుపేట్ మండలం



నవాబుపేట్ మండల పరిధిలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఆయన వర్ధంతిని కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా జరుపుకున్నారు మండల అధ్యక్షులు మేడిపల్లి వెంకటయ్య పూలమాల వేసి వర్ధంతి జరుపుకోవడం జరిగిందని పేర్కొన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్. అంతిమ లక్ష్యం బీసీ ఎస్సీ ఎస్టీ ప్రజలు రాజ్యాధికారం సాధించడమే అంబేద్కర్ కు ఇచ్చే ఘనమైన నివాళి అని అన్నారు అంబేద్కర్ కలలు కన్న అశోక రాజ్యాన్ని నిర్మించడం కోసం బలహీనవర్గాల ప్రజలు అంబేద్కర్ను ఆశయంగా తీసుకోవాలని పేర్కొన్నారు అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్క వ్యక్తి ఆయన అడుగుజాడల్లో నడవాలని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో నవాబుపేట్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మేడిపల్లి వెంకటయ్య, నవపేట్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ సామా వెంకటరెడ్డి, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తలారి శేఖర్, మాజీ సర్పంచ్ ప్రభాకర్ రెడ్డి, మండల ఉపాధ్యక్షులు శివప్రసాద్, చిట్టి గిద్ద ఎంపిటిసి మమ్మద్ ఇక్బాన్ ,ఎస్సీ సెల్ అధ్యక్షులు రామకృష్ణ, టిప్పు సుల్తాన్ ,మధుసూదన్ గౌడ్.ప్రశాంత్, ఎంకేపల్లి భుజంగం , అద్నాన్ , గోపాలకృష్ణ, నాగిరెడ్డిపల్లి గ్రామ అధ్యక్షులు వెంకటేశం, లక్ష్మణ్, యాదగిరి, నరసింహారెడ్డి, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నేడు కాంగ్రెస్ పార్టీ వార్షిక మహోత్సవం

భీమదేవరపల్లి నీలగిరి వార్త న్యూస్ :

హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూర్లో కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం ఏర్పడి ఏడాది అవుతున్నందున శనివారం నాడు భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ లోని వెంకట సాయి గార్డెన్లో పార్టీ ముఖ్య శ్రేణుల సమావేశం జరుగుతుందని ములకలూరు మాజీ ఉపసర్పంచ్ కొలువురి రాజు ఒక ప్రకటనలో తెలిపారు ఈ సమావేశానికి మండలంలోని కార్యకర్త లు హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## ప్రజా పాలన విజయవంత ఉత్సవాలు



దమ్మాయిగూడ నీలగిరి వార్త ప్రతినిధి జంగిలి శివకుమార్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన "ప్రజాపాలన విజయోత్సవాలు" తేది .01/12/2024 నుండి తేది. 09/12/2024 వరకు ఘనంగా జరుగనున్నాయి. "ప్రజాపాలన విజయోత్సవాల" లలో భాగంగా ఈ రోజు దమ్మాయిగూడ మున్సిపల్ పరిధిలోని పోచమ్మ దేవాలయాల వద్ద మరియు ప్రభుత్వ పాటశాల ల వద్ద శుభ్రం చేయడం జరిగింది. ఈ కార్యక్రమాలలో మున్సిపల్ కమిషనర్ శ్రీమతి %ూ% . నాగమణి,కౌన్సిలర్ రామారం శ్రీహరి గౌడ్ , సానిటరీ ఇన్స్పెక్టర్ ప్రభు, ప్రభుత్వ పాటశాల అధ్యాపకులు , ప్రజాప్రతినిధులు మరియు మున్సిపల్ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

## ఘనంగా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతి

### ప్రధానోపాధ్యాయులు తుప్పలి ఆనంద్ కుమార్



నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి

కుల్కచర్ల మండలం చెల్లాపూర్ ప్రాథమిక పాఠశాలలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతిని విద్యార్థులతో కలిసి ఘనంగా జరుపుకున్న ప్రధానోపాధ్యాయుడు సిబ్బంది. వారు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ దేశానికి అందించిన సేవలు మర్చిపోలేనటువంటివని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ను ప్రజలందరూ స్మరించుకోవాలని అన్నారు దేశ స్వాతంత్ర్య అనంత రకాలలో ప్రపంచానికి ఆదర్శవంతమైన స్వయంపాలన కోసం రాజ్యాంగాన్ని అందించారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు దస్తయ్య పాఠశాల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు , ప్రారంభోత్సవాలు చేసిన ఎమ్మెల్యేమల్ రెడ్డి రంగారెడ్డి





హయత్ నగర్ నీలగిరి వార్త (డిసెంబర్ 6):

ఇబ్రహీంపట్నం నియోజకవర్గ అభివృద్ధియే తమ లక్ష్యమని ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి అన్నారు. తుర్కయాంజల్ పురపాలక సంఘం పరిధి మునగనూరు, తొర్రూర్, ఇంజాపూర్, రాగన్నగూడ, కమ్మగూడ గ్రామాలలోని పలు 1,8,13,15,17, 19, వార్డు లలో రూ. 2 కోట్ల 64 లక్షల రూపాయల నిధులతో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలకు ఎమ్మెల్యే శుక్రవారం రాష్ట్ర రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రాంరెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ మల్ రెడ్డి అనూరాధ, వైస్ చైర్ పర్సన్ గుండ్ల హరిత ధన్ రాజ్ గౌడ్, కమీషనర్ అమరేందర్ రెడ్డి తో కలిసి ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రజాపాలన ప్రభుత్వం ఏర్పాటు అయిన తరువాత నియోజక వర్గాని రూ.15 వందల కోట్ల తో అభివృద్ధి పనులు చేయడం జరిగిందని ఆయన అన్నారు. మున్సిపాలిటీ అభివృద్ధికి మున్సిపాలిటీ నిదులే కాకుండా హెచ్ఎండిఏ నుండి దాదాపు రూ. 100 కోట్లు మంజూరైయ్యాని, అదేవిధంగా నిన్న మొన్న రాష్ట్ర రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ నుంచి రోడ్ల కోసం రూ. 60 కోట్లు రావడం జరిగిందని ఆయన తెలిపారు. అదేవిధంగా హయత్ నగర్ నుండి రింగ్ రోడ్డు వరకు సెంట్రల్ లైటింగ్స్ ఏర్పాటు చేయడం జరుగుతుందని, ఇంజాపూర్ నుంచి మునగనూరు, ఇంజాపూర్ నుంచి తొర్రూర్ రోడ్డు, తొర్రూర్ నుండి బ్రాహ్మణ పల్లి నుంచి సాగర్ రోడ్డు లింకు రోడ్డు లు కలపడం జరుగుతుందని తెలిపారు. గత పాలకుల నిర్లక్ష్యంగా గత 15 సంవత్సరాలుగా నియోజకవర్గ అభివృద్ధి నోచుకోలేదని అన్నారు. ఈ కార్యక్రమంలో కమీషనర్ అమరేందర్ రెడ్డి, మున్సిపాలిటీ పార్టీ అధ్యక్షురాలు కొత్త కుర్మ మంగమ్మ శివ కుమార్,ఆయా వార్డుల కౌన్సిలర్లు, అధికారులు రాష్ట్ర జిల్లా బ్లాక్ మున్సిపల్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎంపీ రంజిత్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసిన నూతనంగా గెలిచిన యూత్ కాంగ్రెస్ నాయకులు



నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవాబు పెట్ మండలం

తెలంగాణ యూత్ కాంగ్రెస్ నూతనంగా ఎన్నికైన చేవెళ్ళ అసెంబ్లీ నియోజక వర్గం అధ్యక్షులు – మోత్కుపల్లి మహిపాల్ యాదవ్ జిల్లా జనరల్ సెక్ర టరీ – కౌకుంట్ల రాజేందర్ గౌడ్, మండలాల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులుగా ఎన్నికైన చేవెళ్ళ – కార్తీక్ రెడ్డి ,నవాబ్ పేట – శేఖర్,శంకర్ పల్లీ – ప్రశాంత్ రెడ్డి ,మొయినాబాద్ – విఘ్నేష్ రెడ్డి ,షాబాద్ – సురేందర్. ఈ రోజు వారందరూ చేవెళ్ళ మాజీ ఎంపీ రంజిత్ రెడ్డిని చేవెళ్ళ అసెంబ్లీ ఇంచార్జ్ భీమ్ భరత్ ఆధ్వర్యంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ళ మండల వర్కింగ్ ప్రెసి డెంట్ శ్రీకాంత్ రెడ్డి , రాష్ట్ర కార్యదర్శి గణ పురం ప్రసాద్ చేవెళ్ళ అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు పెంట రెడ్డి యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## నవాబు పేట్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులుగా ఎన్నికైనందుకు తలారి శేఖర్‌ను సన్మానించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవాబుపేట్ మండలం

నవాబుపేట్ మండలంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తలారి శేఖర్ ను నవాబుపేట్ మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మేడిపల్లి వెంకటయ్య ఘనంగా సన్మానించారు. కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ సామా వెంకట్ రెడ్డి యూత్ కాంగ్రెస్ అధ్యక్షులుగా ఎన్నికైన శేఖర్ ను పార్టీ కోసం మునుముందు కష్టపడి ఉన్నత పదవులు వచ్చే విధంగా పనిచేయాలని అన్నారు. నవాబుపేట్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అందరూ పార్టీ కార్యాలయంలో తలారి శేఖర్ ను శాలువా కప్పి పూలమాలతో సన్మానించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## విద్యార్థులు క్రీడల్లో రాణించాలి

### - టిపిసిసి ప్రచార కమిటీ రాష్ట్ర కో కన్వీనర్ అంతర్జాతీయ ఆర్య వైశ్య ఫెడరేషన్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్త



ఎల్బీనగర్ నీలగిరి వార్త (డిసెంబర్ 6):

విద్యార్థులు క్రీడల్లో రాణించాలని టిపిసిసి ప్రచార కమిటీ రాష్ట్ర కో కన్వీనర్ అంతర్జాతీయ ఆర్య వైశ్య ఫెడరేషన్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ ,రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్త అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు క్రీడల్లో రాణించి జాతీయ స్థాయి లో విజయం సాధించాలని ఆయన అన్నారు. నాగోల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో ప్రో కబడ్డీ జూనియర్స్ క్రీడాకారులు పూణె లో జాతీయ స్థాయి పోటీలకు సిద్ధం అయ్యేందుకు కబడ్డీ కోర్టు మాట్స్ పోటీలను ఉప్పల శ్రీనివాస్ గుప్త ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉప్పల శ్రీనివాస్ గుప్త ఈ సందర్భగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం క్రీడలకు అన్ని విధాలా కృషి చేస్తుంది అని క్రీడా మైదానాలు ఏర్పాటు చేస్తున్నారని అని ఆయన అన్నారు. విద్యార్థులు క్రీడల్లో రాణించి సమాజానికి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆయన అన్నారు. నాగోల్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు నోసా తో పాటుగా తము అన్ని విధాలుగా సహకారం అందిస్తామన్నారు. జాతీయ స్థాయిలో మొదటి స్థానంలో నిలిపి తెలంగాణకు పేరు తేవాలని అన్నారు. విద్యార్థులకు , కోచ్ లకు ట్రాక్ షూట్ లను అందించారు. నాగోల్ జిల్లా పరిషద్ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థుల సంఘం ప్రధాన కార్యదర్శి మేకల సత్యనారాయణ మాట్లాడుతూ ప్రో కబడ్డీ జూనియర్స్ క్రీడాకారులను ప్రోత్సహిస్తున్న ఉప్పల శ్రీనివాస్ గుప్త కు ధన్యవాదములు తెలిపారు. పాఠశాల అభివృద్ధికి ఎల్ల వేళలా ముందుంట మన్నారు. ఈ కార్యక్రమంలో హెడ్మాస్టర్ లక్ష్మి దేవి, ఉపాధ్యాయులు రవి కుమార్, విమల, ఫిజికల్ డైరెక్టర్ లు శంకర్ నాయక్, మమత తదితరులు టీచర్లు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ప్రో కబడ్డీ జూనియర్స్ క్రీడాకారులతో కబడ్డీ అడి ప్రాక్టీసు సెషన్ ను ప్రారంభించారు.



# ఇజ్జత్ నగర్‌లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా వర్ధంతి

## నివాళులు అర్పించిన సిపిఐ రామకృష్ణ శేర్లింగంపల్లి కార్యదర్శి

శేరిలింగంపల్లి నీలగిరి వార్త




కుల వ్యవస్థ అంటరానితనం అస్పృశ్యత కోట్లాది జీవితాలను మానవీయ ఉందాలను నిరాకరించాయి ఇలాంటి వివక్షపూరిత సమాజంలో పుట్టిన ధ్రువతార డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ దళిత జాతులను కులం పేరుతో మంచినీటికి దూరంగా ఉంచిన అగ్రకుల సమాజానికి వ్యతిరేకంగా మహారాష్ట్రలో నాసిక్ ప్రాంతంలో మహద్ చెరువు పోరాటం అందరి దృష్టిని మళ్లించింది. భారతదేశంలో పుట్టిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు ఉండాలని హారోరాత్రులు కష్టించి భారతదేశానికి. రాజ్యాంగాన్ని అందించిన. ప్రపంచ మేధావి. 75 వసంతాలు పూర్తి చేసుకున్నప్పటికీ. భారత రాజ్యాంగం ఇచ్చిన హక్కులను అమలు చేయడంలో విఫలమైన ప్రభుత్వాలు. పైపెచ్చు భారత రాజ్యాంగాన్ని మార్చుతామని. వంకర మాటలు భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవడం భారత ప్రజల పౌరుల ప్రతి ఒక్కరి పైన ఉందని అన్నారు.. ఈ కార్యక్రమంలో. ఎస్ కొండలయ్య జెట్టి శ్రీనివాస్ పాల్గొన్నారు.

# డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలి: చైర్మన్ గోపి



శేరిలింగంపల్లి :
భారత రాజ్యాంగ సృష్టి కర్త డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని గ్రేటర్ హైదరాబాద్ స్వచ్ఛ అటో టిప్పర్స్ చైర్మన్ ఎత్తరి గోపి అన్నారు.

డాక్టర్ బిఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా గురువారం నాడు జీహెచ్ఎంసీ స్వచ్ఛ అటో టిప్పర్స్ రిక్షా డ్రైవర్స్ కార్మికులు యూనియన్ కార్యాలయంలో వేడుకలు జరిగాయి. గ్రేటర్ హైదరాబాద్ స్వచ్ఛ ఆటో టిప్పర్స్ వైస్ చైర్మన్ మల్లేష్, కోశాధికారి జి.వెంకటేష్, రిక్షా పుల్లర్స్ కాలనీ అధ్యక్షుడు లింగయ్య, ప్రధాన కార్యదర్శి అల్వాల్ భాస్కర్, అశోక్,రవీందర్,ఉపేందర్, రమేష్,కిరణ్,రవి, ప్రైవేటు డ్రైవర్స్ యూనియన్ చేవిటి వెంకన్న తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారందరు అంబేద్కర్ చిత్ర పటానికి, విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా చైర్మన్ గోపి, మల్లేష్ తదితరులు మాట్లాడుతూ దేశానికి అంబేద్కర్ చేసిన సేవలు,ప్రతి భారతీయుడికి కనువిప్పు కల్పించిన గొప్ప మనసున్న మహా వ్యక్తని కొనియాడారు.

# అంబేద్కర్ అందరికీ ఆదర్శప్రాయుడు



నీలగిరి వార్త పాలకీడు
అంబేద్కర్ 68వ వర్ధంతి జడ్పిహెచ్ఎస్ పాలకీడు హెచ్ఎం, ఎంఈఓ ఇంజమురి కాటయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా శుక్రవారం ఆయన మాట్లాడారు. అంబేద్కర్ అందరికీ ఆదర్శప్రాయుడని ఆయన కొనియాడారు.ప్రతి విద్యార్థి అంబేద్కర్ ఆశయాలు లక్ష్యాలు అనుగుణంగా భవిష్యత్తులో రాణించాలని కోరారు . ఉపాధ్యాయులు ఉపేందర్ ,స్వప్న, శ్రీనివాస్ రెడ్డి, సైదులు, సుభాషిని, రెహమతు, నరేష్, ఎమ్మార్పీఎస్ యువజన నాయకులు సతీష్ పలువురు విద్యార్థులు పాల్గొన్నారు.

# మంత్రి ఉత్తం కుమార్ రెడ్డికి వినతిపత్రం

## పాలకీడు మండల అధ్యక్షుడు ఎన్ వి సుబ్బారావు ఆధ్వర్యంలో



నీలగిరి వార్త పాలకీడు
పాలకీడు మండలం జాన్ పహాడ్ గ్రామ కోదండ రామాలయ అభివృద్ధి కొరకు మంత్రి ఉత్తంకుమార్ రెడ్డికి మండల పార్టీ అధ్యక్షుడు ఎన్ వి సుబ్బారావు ద్వారా వినతి పత్రం అందజేసిన ఆలయ చైర్మన్ పేరూరి నాగయ్య రామాలయ అభివృద్ధికి రూ 10 లక్షల రూపాయల నిధులు మరియు, ఆలయ పూజారికి నివాసగృహము మంజూరు చేయవలసినది గా రాష్ట్ర భారీ నీటి పారుదల శాఖ మంత్రివర్యులు ఎన్ ఉత్తంకుమార్ రెడ్డి కి వినతిపత్రం అందజేయడం జరిగింది, ఇట్టి కార్యక్రమంలో కూరపాటి కోటయ్య, రామాలయ పూజారి జగదీషాచార్యులు మంత్రి ని కలిసిన వారిలో ఉన్నారు.

# '68వ వర్ధంతి సందర్భంగా అంబేద్కర్‌కు ఘన నివాళి'

## ఎంసిపిఐ(యు) నాయకులు ఇస్లావత్ దశరథ్ నాయక్

శేరిలింగంపల్లి నీలగిరి వార్త



ఎస్సి ఎస్టీ బీసీ మైనార్టీ జనాభా కనుగుణంగా సంపదలో చట్టసభల్లో వాటాకై పోరాడి సాధించుకున్నప్పుడే డాక్టర్ బి ఆర్ అంబేద్కర్‌కు ఘన నివాళి అందుతుందని ఎంసిపిఐ (యు) మియాపూర్ డివిజన్ కార్యదర్శి కామ్రేడ్ ఇస్లావత్ దశరథ్ నాయక్ అన్నారు.భారత మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ (ఐక్య)- ఎంసిపిఐ(యు) ఆధ్వర్యంలో సమసమాజ స్వాప్నికుడు,రాజ్యాంగ నిర్మాత, అమరజీవి డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా మియాపూర్ నడిగడ్డ తండా లో ఆయన విగ్రహని పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈసందర్భంగా పార్టీ డివిజన్ నాయకులు కార్యదర్శి దేవనూర్ నర్సింహా అధ్యక్షతన జరిగింది. ఇస్లావత్ దశరథ్ నాయక్ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి సమాజంలో అత్యంత వెనుకబడిన ప్రజలకు అభివృద్ధి పలాలు అందాలని అందుకు రాజ్యాంగం మార్గాన్ని చూపిన గొప్ప సంఘసంస్కర్త, అంటరానితనం వివక్షలపై అలుపెరుగని పోరు చేసిన భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న అవార్డు గ్రహీత, సమ సమాజ స్థాపకుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని కానీ ఆయన కలలన్నీ కళ్ళలుగానే మిగిలాయని,ఇలాంటి పరిస్థితుల్లో దేశ రాజ్యాంగాన్ని లౌకిక తత్వాన్ని సార్వభౌమాధికారాన్ని కాపాడేందుకు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాల కనుగుణంగా ముందుకు సాగేందుకు కమ్యూనిస్టులు అంబేద్కర్ వాదులు కృషి చేయాలని అన్నారు . ఈ కార్యక్రమంలో ఇస్లావత్ దశరథ్ నాయక్, దేవనూర్ నరసింహ, క్రిష్ణ నాయక్, బి నర్సింహా తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణా రాష్ట్ర సమగ్ర శిక్షా ఉద్యోగుల నిరవధిక సమ్మె - కొనసాగుతున్న నిరసన ప్రదర్శనలు

శేరలింగంపల్లి నీలగిరి వార్త



తెలంగాణ రాష్ట్ర సమగ్ర శిక్షా ఉద్యోగుల సంఘం పిలుపు మేరకు రాష్ట్ర వ్యాప్తంగా తమ డిమాండ్ల సాధన కోసం చేస్తున్న సమ్మె లో భాగంగా రంగారెడ్డి జిల్లా సమగ్ర శిక్ష అభియాన్ లో పనిచేస్తున్న 721 కాంట్రాక్ట్ ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు డిసెంబర్ 10 వ తేదీ నుంచి సమ్మెబాట పట్టనున్నట్లు యూనియన నాయకులు తెలిపారు.
గత 20 సంవత్సరాల నుండి చాలి చాలని జీతాలతో విధులు నిర్వహిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటివరకు కూడా తమ సమస్యలు పరిష్కరించకుండా నిర్లక్ష్యం వహిస్తోందన్నారు.సమాన పనికి సమాన వేతనం సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం రెగ్యులర్ అయ్యేందుకు పూర్తి అర్హతలు ఉన్న కేంద్ర రాష్ట్ర పథకాల పేర్లు చెప్పి ఉద్యోగులను పట్టించుకోవడం లేదని,సమగ్ర శిక్షా అభియాన్ పథకం ఆర్థిక వనరులు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యం తో నడుస్తున్న ఉద్యోగుల నియామకం రాష్ట్ర పరిధిలోకి వచ్చిన రాష్ట్ర ప్రభుత్వాలు వహించిన నిర్లక్ష్యం పైన ఉద్యోగులు ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో తెలంగాణ పి సీ సీ అధ్యక్షుని హోదాలో ప్రస్తుత రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని , తక్షణమే రెగ్యులర్ చెయ్యాలని అప్పటివరకు ఎంటీఎస్ ఇవ్వాలని ఉద్యోగులు కోరారు. నిరసన కార్యక్రమాలలో భాగంగా నేడు మండల కార్యాలయం ఎదుట పలువురు సమగ్ర శిక్షా ఉద్యోగులు మండల విద్యాధికారి ,మండల పరిషత్ అధికారి, మండల తహసీల్దార్ అధికారి కి వినతి పత్రం ఇచ్చిరు. శనివారం నుండి జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద పెద్దయెత్తున నిరసన ప్రదర్శనలు చేస్తున్నట్లు తెలిపారు.
ఇప్పటికైనా సమగ్ర శిక్షా ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని ఉద్యోగులు డిమాండ్ చేస్తూ సమ్మెబాట పట్టనున్నట్లు తెలిపారు.

# అట్టడుగు బడుగు బలహీన అణగారిన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్





## - ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షులు తప్పెట్ల శ్రీరాములు మాదిగ

## - ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి వేడుకలు

నీలగిరి వార్త, సూర్యాపేట:-
రాజ్యాంగ నిర్మాత ప్రపంచ మేధావి, అట్టడుగు బడుగు, బలహీన అణగారిన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని టీ ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షులు తప్పెట్ల శ్రీరాములు మాదిగ అన్నారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ఖమ్మం క్రాస్ రోడ్డు వద్ద గల డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి శుక్రవారం టిఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ కృషి వలనే పేద, దళిత వర్గాలకు రాజ్యాంగ ఫలాలు అందుతున్నాయని తెలిపారు. రాజ్యాంగ మౌలిక సూత్రాల అనుగుణంగా ప్రజలకు స్వేచ్ఛ, సమానత్వం, ప్రజలకు కల్పిస్తూ పాలకులు ప్రజలకు పరిపాలన అందిస్తున్నారని చెప్పారు. దేశ ప్రజలకు ఆయన ఒక దిక్సూచి అని కుల వివక్షత సామాజికపరమైన అసమాన తలకు వ్యతిరేకంగా ప్రజలకు సామాజిక న్యాయం కావాలనే సంకల్పంతోనే రాజ్యాంగ నిర్మాణానికి శ్రీకారం చుట్టారని, పేద ప్రజల అభ్యున్నతికి పాలకులు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో టీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కొండగడుపుల సూరయ్య మాదిగ, జిల్లా అధ్యక్షులు పుట్టల శ్రవణ్ కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి వల్దాస్ శంకర్, పట్టణ అధ్యక్షుడు పిడమర్తి మధు, ఆత్మకూరు ఎస్ మండల అధ్యక్షుడు బొల్లె అశోక్, మంద మహేష్, చాకలి ఎస్సీ సాధన సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు సట్టు నాగయ్య రజక తదితరులు పాల్గొన్నారు.

# ఈ విశ్వవిద్యాలయంలో చదవడం నిజమైన అదృష్టం

## జేఎన్‌టీయూ విద్యార్థులను ఉద్దేశించి డిప్యూటీ సీఎం

శేరిలింగంపల్లి నీలగిరి వార్త





, "రేపటి భవిష్యత్తుకు మీరే పునాదులు" అని ప్రశంసించారు. విద్యార్థులు తమ లక్ష్యాలను సాధించడానికి ఏ ఒక్క అవకాశాన్ని వదులుకోకుండా ముందుకు సాగాలని సూచించారు.
అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా...డిప్యూటీ సీఎం మాట్లాడుతూ, "నేడు అంబేద్కర్ వర్ధంతి. దేశానికి అత్యంత ప్రేరణనిచ్చిన మహానుభావుడిని స్మరించుకోవడం గర్వకారణం. ఆయన దేశానికి చేసిన సేవలు ఎన్నటికీ మరువలేనివి" అని అన్నారు. అంబేద్కర్ జీవితం ఎప్పుడూ పాజిటివ్ దిశగా సాగిందని, ప్రతి ఒక్కరికీ సమాన హక్కులను అందించడంలో ఆయన కృషి స్ఫూర్తిదాయకమని అభిప్రాయపడ్డారు.

**అంబేద్కర్ కన్న కలలు సాకారం చేయాలి**

అంబేద్కర్ రాజ్యాంగం గురించి మాట్లాడిన డిప్యూటీ సీఎం, "మన రాజ్యాంగాన్ని ప్రతి నెలా ఒక్కసారి అయినా చదవడం ప్రతి ఒక్కరి బాధ్యత. అది మన హక్కులను, బాధ్యతలను గుర్తు చేస్తుంది" అన్నారు. "విద్య ద్వారానే అన్ని సమస్యలకు పరిష్కారం సాధ్యమని గుర్తుంచుకోవాలి" అని సూచించారు.

**దళితులకు మాత్రమే కాదు, సమస్త వర్గాల కోసం అంబేద్కర్ ఆలోచనలు**

"కొంతమంది అంబేద్కర్ ఆలోచనలను కేవలం అణగారిన వర్గాలకు మాత్రమే పరిమితం చేశారు" అని విమర్శించిన డిప్యూటీ సీఎం, "అయితే, ఆయన ప్రతి ఒక్కరి హక్కుల కోసం పోరాడారు. ప్రతి వర్గానికి సమానమైన అవకాశాలను కల్పించారు" అని స్పష్టంచేశారు.

**మహిళల సంక్షేమం పట్ల అంబేద్కర్ దృష్టి**

డిప్యూటీ సీఎం అన్నారు: "అంబేద్కర్ దళిత మహిళలకే కాకుండా అన్ని వర్గాల మహిళల సంక్షేమం గురించి ఆలోచించారు. మహిళల హక్కులు, లేబర్ లాస్ (8 గంటల పని సమయం) వంటి చట్టాల అమలుకు ఆయన నాంది పలికారు."

**విద్యార్థులకు ప్రత్యేక సూచనలు**

"విద్య ద్వారానే వ్యక్తిత్వ పరిపూర్ణత సాధ్యమవుతుంది. రేపటి సమసమాజ నిర్మాణానికి మీరు కీలకం. చదువు మీద దృష్టి పెట్టండి, జీవితంలో అన్ని అవకాశాలను వినియోగించుకోండి" అని డిప్యూటీ సీఎం విద్యార్థులకు సూచించారు.

**కాంగ్రెస్ ప్రభుత్వంపై విశ్వాసం**

డిప్యూటీ సీఎం మాట్లాడుతూ, "అంబేద్కర్ చూపిన మార్గంలోనే కాంగ్రెస్ ప్రభుత్వం నడుస్తోంది. సమసమాజ స్థాపనకు విద్య ద్వారానే మార్పు సాధ్యమని మేము నమ్ముతున్నాం"అని పేర్కొన్నారు.
జేఎన్టీయూహెచ్ క్యాంపస్లో గౌ. ఉపముఖ్యమంత్రి సందర్శన: భారతరత్న డా. బి.ఆర్. అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా గౌరవనీయ ఉపముఖ్యమంత్రి మళ్ళు భట్టి విక్రమార్క జేఎన్టీయూహెచ్ విశ్వవిద్యాలయాన్ని సందర్శించారు. ఆయన డా. బి.ఆర్. అంబేద్కర్ మరియు జవహర్లాల్ నెహ్రూ విగ్రహాలకు పూలమాలలు వేసి, జేఎన్ ఆడిటోరియంలో విద్యార్థులు మరియు సిబ్బందిని ఉద్దేశించి ప్రసంగించారు.
ఈ సందర్భంగా, ఒక ప్రొఫెసర్ క్యాంపస్లోకి ప్రవేశించబోతుండగా, భద్రతా క్రమంలో భాగంగా పోలీసులు ఆమెను ఆపి ఐడీ కార్డ్ చూపించమని అడిగారు. ఆమె దగ్గర ఐడీ కార్డ్ లేకపోవడంతో ఆమెను క్యాంపస్లోకి అనుమతించలేదు. దీనిపై ఆ ప్రొఫెసర్ రెక్టర్ రిజిస్ట్రార్లకు సమాచారం అందించగా, వారు వెంటనే స్పందించి పోలీసులకు ఆమెను అనుమతించాలని సూచించారు.అయితే, ఆ ప్రొఫెసర్ ఈ ఘటన పట్ల తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసి, ఈ చర్యలను రిజిస్ట్రార్ ప్రేరేపించినవని ఆరోపించారు. తన అసంతృప్తిని గౌ. ఉపముఖ్యమంత్రి కి తెలియజేసి, ప్రెస్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా ముందు వివరించారు.

**రిజిస్ట్రార్ వివరణ:**

రిజిస్ట్రార్ ఈ ఘటనపై స్పందిస్తూ, "పోలీసులు గౌ. ఉపముఖ్యమంత్రి సందర్శన ప్రోటోకాల్ ప్రకారం మాత్రమే పని చేశారు. ఉదయం 10:45 వరకు క్యాంపస్లోకి ప్రవేశానికి ఎటువంటి అడ్డంకులు లేవు. కానీ, గౌ. ఉపముఖ్యమంత్రి రాక సంకేతం ఇచ్చిన తర్వాత, ఐడెంటిటీ కార్డ్లను పరిశీలించడం ప్రారంభించారు. ఈ సంఘటన ఉదయం 11:00 సమయంలో జరిగింది. ఇది పూర్తిగా భద్రతా క్రమపద్ధతుల ప్రకారమే జరిగినదిబీ ఎవరినైనా ఉద్దేశపూర్వకంగా అడ్డుకోవడం జరగలేదు" అని అన్నారు.

# శ్రీ క్యాతం వారి వివాహ మహోత్సవం వేడుకల్లో పాల్గొన్న భేరి రామచందర్ యాదవ్

శేరిలింగంపల్లి నీలగిరి వార్త



రంగారెడ్డి జిల్లా శంషాబాద్ తొండుపల్లి యాఎస్ గార్డెన్‌లో రెజ్లింగ్ కోచ్ చి" శ్రీకాంత్ యాదవ్ మౌనికల వివాహ వేడుకల్లో పాల్గొన్నారు. పరిగి నియోజకవర్గం కంటెస్టెడ్ ఎమ్మెల్యే బీసీఐకే వేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు భేరి రామచందర్ యాదవ్ నూతన దంపతులను నిండు నూరేళ్ళ ఆయురారో గ్యాలతో సుఖసంతోజలతో ఆనందంగా జీవించాలని రెజ్లింగ్ కోచ్‌గా జాతీయ స్థాయిలో మంచి పేరు తెచ్చుకోవాలని మనస్ఫూర్తిగా ఆశీర్వదించినారు నార్సింగ్ మాజీ సర్పంచ్ అశోక్ కుమార్ యాదవ్, నిజాంబాద్ యాదవ్ సంఘం చైర్మన్ నందకిషోర్ యాదవ్, అందేలా కుమార్ యాదవ్, జాతీయస్థాయి రెస్లింగ్ పోటీల్లో అవకాశం దక్కించుకున్న నరేందర్ నేతాజీ నగర్ కాలనీ యోజన నాయకులు నరేందర్ యాదవ్ సంగం సభ్యులు బీసీ సంఘం నాయకులు ప్రజాప్రతినిధులు బంధుమిత్రులు శ్రేయోభిలాషులు పెద్ద ఎత్తున పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.





ఎల్బీనగర్ నీలగిరి వార్త (డిసెంబర్ 6):

ఎల్బీనగర్ కామినేని ఆసుపత్రిలో అనారోగ్యంతో చికిత్స పొందుతున్న ఎల్బీనగర్ ఏసీపీ కృష్ణయ్యని టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్, మాజీ ఎంపీ మధుయాష్కీ గౌడ్ శుక్రవారం పరామర్శించారు. తొందరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. వారి కుటుంబ సభ్యులతోనూ మాట్లాడి ధైర్యం చెప్పారు. వైద్యులతో మాట్లాడి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. వనస్థలిపురం ఏసీబీ కాశీ రెడ్డి, హైదరాబాద్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పాశం అశోక్ గౌడ్ లు కూడా పరామర్శించారు.

# హయత్‌నగర్ పోలీసు ఠాణాలో పెద్ద శబ్దంతో పేలుడు




హయత్ నగర్ నీలగిరి వార్త (డిసెంబర్6 ) :
హయత్ నగర్ పోలీస్ ఠాణా ప్రాంగణంలో చెత్త ను శుభ్రం చేసి తగులబెట్టుతున్న క్రమంలో ప్రమాదం జరిగిందని సిఐ నాగరాజు గౌడ్ తెలిపారు. సిఐ నాగరాజు గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం హయత్ నగర్ ఠాణాలో ఔట్సోర్సింగ్ ఉద్యోగినిగా సూర్యకళ పని చేస్తుందని,ఆమె రోజు మాదిరిగానే శుక్రవారం ఠాణా ఆవరణలోని స్టోర్ రూం వెనుక ఉన్న చెత్తను క్లీన్ చేసి చెత్తను ఒకే దగ్గరకి చేర్చి నిప్పంటించింది. అక్రమంలోనే అక్కడ ఉన్న పాత ఖాళీ బాటిల్స్, టైర్స్ , చెత్త వలన పెద్ద శబ్దంతో పేలుడు సంభవించింది. దీంతో ఆమెకు నుదుటిపై, ఎడమ కంటికి అక్కడక్కడ స్వల్ప గాయాలు కావడంతో వేంటనే సిఐ నాగరాజు గౌడ్ గాయపడిన సూర్యకళను సమీపంలోని హయత్‌నగర్‌లోని సన్‌రైజ్ ఆస్పత్రికి తరలించి చికిత్స అందించారు. అనంతరం వనస్థలిపురంలోని శారద కంటి ఆసుపత్రి నందు కంటికి చికిత్స చేయించినారు. పేలుడు సంభవించిన సంఘటన స్థలాన్ని క్లూస్ టీం, బాంబు స్క్వాడలతో తనిఖీలు నిర్వహించడం జరిగిందని, రిపోర్ట్ వచ్చిన తర్వాత ప్రమాదానికి గల కారణాన్ని తెలియజేస్తామని సిఐ నాగరాజు గౌడ్ తెలిపారు.

## డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 68వ వర్ధంతి

మునగాల ప్రతినిధి నీలగిరివార్త: డిసెంబర్ 06



మునగాల:మండలపరిధిలోని బా రకత్ గూడెం గ్రామంలోస్థానిక అంబేద్కర్ విగ్రహంవద్ద ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో,ఎమ్మార్పీఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు గుడిపాటి కనకయ్య మాదిగ, ఆధ్వర్యంలో,డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు,ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గ్రామపంచాయతీ కార్యదర్శి డి శ్వేత,హాజరైవారు మాట్లాడుతూ,డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారు భారతదేశానికి లిఖితపూర్వకమైన,అతిపెద్ద రాజ్యాంగాన్ని అందించిన మహానుభావుడుడాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ అని భారతదేశంలోనే అందరికీ సమాన హక్కులు కల్పించిన మహనీయుడు డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ అని అందరూకూడా నేటిసమాజంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, అందరివాడిగా భారతప్రజలు స్వీకరించాల్సిన అవసరం ఎంతైనాఉందని, ఈసందర్భంగా వారుమాట్లాడారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు గుడిపాటి కనకయ్య మాదిగ,మొలుగూరి ప్రదీప్, గుడిపాటి రాంబాబు, రాంపంగు నాగయ్య, ఎల్ లెనిన్,జె పుల్లయ్య, ఎస్.కె రంజాన్, ఆర్ నర్సయ్య, తదితరులుపాల్గొన్నారు.

## భారతరాజ్యాంగనిర్మాత"విశ్వ మేధావిప్రపంచ జ్ఞాని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి

**మాదిగ ఉద్యోగుల సమైక్యరాష్ట్ర నాయకులు కత్తి నాగరాజు మాదిగ**

మునగాల ప్రతినిధి నీలగిరివార్త: డిసెంబర్ 06



మునగాల: మాదిగ ఉద్యోగుల సమైక్య ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి 68వ వర్ధంతి సందర్భంగా పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించిన మాదిగ ఉద్యోగులసమైక్యరాష్ట్ర నాయకులు కత్తి నాగ రాజు మాదిగ, ఈసందర్భంగా వారు మాట్లాడుతూ, భారత రాజ్యాంగ నిర్మాత విశ్వ మేధావి ప్రపంచజ్ఞాని భారతదేశ మొట్టమొదటి న్యాయశాఖమంత్రి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని వారు అన్నారు, ప్రపంచ వ్యాప్తంగా అతిపెద్ద రాజ్యాంగాన్ని అందించిన మహనీయుడు బాబాసాహెబ్ అంబేద్కర్ అని ఈ సందర్భంగా వారి సేవలను వారు కొనియాడారు,

## ప్రమాద బీమా చెక్కు పంపిణీ



కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

గాయత్రి బ్యాంకు కామారెడ్డి శాఖ యందు జరిగిన ఒక కార్యక్రమంలో గాయత్రి బ్యాంక్ యొక్క ఖాతాదారులైన సోప్పరి హనుమంతు ప్రమాదవశాత్తు మరణించగా మృతునికి ది గాయత్రి కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ యందు గల గాయత్రి నిర్భయ సేవింగ్ ఖాతాపై గల ప్రమాద బీమా సౌకర్యం ద్వారా అతని భార్య అయిన సొప్పరి స్రవంతికి ఒక లక్ష రూపాయల చెక్కును ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి మరియు బ్రాంచ్ మేనేజర్ ఈరవల్లి రాజు చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా కామారెడ్డి ఎమ్మెల్యే మాట్లాడుతూ ఖాతాదారులకు కనీస డిపాజిట్ తోనే ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పిస్తూ పేద మరియు మధ్యతరగతి వినియోగదారులకు ప్రమాద బీమా కల్పిస్తూ వారికి అండగా ఉంటుందని హర్షం వ్యక్తం చేశారు. గాయత్రి బ్యాంక్ వినియోగదారుల ఆర్థిక ప్రగతికి సహకారం అందిస్తుందని అభినందించారు. 24 గంటలు ఏటీఎం లలో నగదు అందుబాటులో ఉంచడం ద్వారా కామారెడ్డి మరియు పరిసర ప్రాంత ప్రజల నగదు అవసరాలను తీరుస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే, బ్రాంచ్ మేనేజర్ మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక సమరసత వేదిక కామారెడ్డి ఆధ్వర్యంలో డా. బాబా సాహెబ్ అంబేద్కర్ వర్ధంతి

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

ఏటివాలున ఈదేవారు ఎందరో ఉంటారు. ఏటికి ఎదురీదేవారు కొద్దిమంది ఉండవచ్చు. ఏటి నీటిని ఎదురు తిప్పేవారు ఎందరుంటారు? డాక్టర్ అంబేద్కర్ అలాంటి వ్యక్తి.
సాంఘిక దురాచారాలకు లొంగిపడి ఉండేవారు ఎందరో ఉంటారు. వాటిని ఎదిరించేవారు కొద్దిమంది ఉండవచ్చు. ఆ దురాచారాలను రూపుమాపడానికి కంకణం కట్టుకున్నవారు ఎందరుంటారు ఆ కృషిలో అద్భుత విజయాలు సాధించినవారు ఎందరుంటారు. డాక్టర్ అంబేద్కర్ అలాంటి అపురూప వ్యక్తి.దళితులు, పీడితులు, ఉపేక్షితులు అంతా సగర్వంగా తల ఎత్తుకు తిరగాలి. అంతరాలూ అపోహలూ అంతమై సమాజంలో సమత మమతలు వెల్లివిరియాలి అదే ఆయన ఆలోచన, అదే ఆయన ఆకాంక్ష, అదే ఆయన ఆవేదన, అదే ఆయన కార్యరంగం, అదే ఆయన జీవన లక్ష్యం.ఆ లక్ష్య సాధనలో ఎన్ని విజయాలు సాధించినా తృప్తి అనేది. ఎరగని వ్యక్తి ఆయన. తాను గొప్పవాడు కావడంతో ఆయన తృప్తిపడలేదు. ఆయనకు పెద్ద పెద్ద పదవులే లభించాయి. స్వతంత్ర భారతంలోని తొలి మంత్రి వర్గంలో ఆయన మంత్రి అయినారు. ఆ పదవి వల్ల దళిత జన సేవకు ప్రయోజనం లేదని తెలుసుకున్న మరుక్షణంలో ఆయన దానిని కాలదన్నారు. దళిత జన సేవకు ఇతర మార్గాలను చేపట్టారు.అంబేద్కర్ జీవితం త్యాగమయం, కర్మమయం, తపోమయం. ఆయన పలుకు, ఆయన వ్యవహరణ తీరు, ఆయన నాయకత్వ లక్షణం, ఆయన సంఘటనా దక్షత, అందరిని కలుపుకుంటూ ముందుకు పోవడంలో ఆయన చూపిన ప్రతిభ, ఆయన పాండిత్యం అన్నీ విలక్షణమైనవి. అట్టడుగు కుటుంబంలో జన్మించి, తనసంకల్ప బలంతో మహామనిషిగా ఎదిగిన వ్యక్తి ఆయన.అంబేద్కర్ లో మేధాసంపత్తి, కరుణాగుణం ఒండొంటితో పోటీ పడుతూ వుంటాయి. ఈ శుభ లక్షణాలు రెంటినీ సమపాళ్ళతో కలబోసుకున్న అరుదైన వ్యక్తిత్వం ఆయనది. ఆయన తన జీవిత చరమాంకంలో బౌద్ధ మతాన్ని స్వీకరించడానికి ఒక కారణం ఈ మేలి కలయికయే.అంబేద్కర్ అక్షరాలా విప్లవవాది. సాహసంతో, ఆత్మ విశ్వాసంతో సుదీర్ఘ పోరాటం సాగించిన యోధుడు ఆయన. మహత్తర కార్యాలు సాధించాలనే పట్టుదల ఆయనకు పెట్టని సొమ్ము. అట్టడుగు మనిషి పడుతున్న పాట్లు పట్ల ఆయన మనసులోని వేదన ఆయన రచనలలో, ప్రసంగాలలో వ్యక్తమయ్యేది. ఆదర్శవాదం, దూరదృష్టి ఆయన జీవితంలో అడుగడుగునా కనిపించే అంతస్సూత్రాలు.



## ఎమ్మెల్యేగా సంవత్సర కాలం పూర్తి చేసుకున్న మదనన్నకు శుభాకాంక్షలు తెలిపిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు

**లక్ష్మణ్ రావు ఠాకూర్ (నాగిరెడ్డిపేట్ మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు)**

నీలగిరివార్త: డిసెంబర్ 06

ఎల్లారెడ్డి నియోజకవర్గానికి మరియు తెలంగాణ రాష్ట్రానికి మీరు అందించిన అమూల్యమైన సేవలు మరియు అభివృద్ధి కార్యక్రమాలు నిజంగా ప్రశంసనీయం. మీ దూరదృష్టి, పట్టుదల, మరియు ప్రజల సంక్షేమం పట్ల మీకున్న అంకితభావం నియోజకవర్గ ప్రజల జీవితాలలో విశేషమైన మార్పులను తీసుకువచ్చాయి.
మీ సేవలు:
ఆదర్శ శాసనసభ్యుడిగా ప్రజల సమస్యలను సమర్థంగా పరిష్కరించడంలో మీ కృషి అసాధారణం.
అభివృద్ధి కార్యక్రమాలు :
పాఠశాలలు, కళాశాలలు, మరియు సదుపాయాల అభివృద్ధికి తీసుకున్న చొరవలు అభినందనీయమైనవి.
వాటర్ గ్రిడ్, రోడ్ల నిర్మాణం, మరియు గ్రామీణ అభివృద్ధి: ఈ చర్యలు ప్రజల రోజువారీ జీవితంలో గణనీయమైన సౌలభ్యాన్ని అందించాయి.
సమాజ సేవ:



పేదల కోసం చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలు, నిరుపే దలకు భవనాల నిర్మాణం, మరియు యువత కోసం ఉపాధి అవకాశాల సృష్టి మీ నాయకత్వం గొప్పతనాన్ని వెల్లడిస్తు న్నాయి. మీ సేవలు ప్రజల మనసులను గెలుచుకుని మీపై నమ్మకాన్ని మరింత పెంచాయి. మీ ఆధ్వర్యంలో ఎల్లారెడ్డి నియోజకవర్గం అద్భుతమైన అభివృద్ధిని సాధించింది. మీ వంటి నాయకుడు మన నియోజకవర్గానికి ఉండటం గర్వకారణం.ప్రజల సంక్షేమం పట్ల మీరు చూపిన శ్రద్ధకు కృతజ్ఞతలు తెలియజేస్తూ, మీ భవిష్యత్ కార్యక్రమాలు విజయవంతం కావాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నాను.
ఆనందం,ఆరోగ్యం మరియు సంపూర్ణ ఆయుష్షు కోరుకునే లక్ష్మణరావు ఠాకూర్ అని తెలియజేయడం జరిగింది.

## వేతన బకాయిలు వెంటనే చెల్లించాలి

**కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి**

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

ప్రభుత్వ ఉద్యోగులు, పోలీసులు, రిటైర్డు ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని కామారెడ్డి మున్సిపల్ కార్యాలయం ముందు కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి ఆధ్వర్యంలో..బీజేపీ నాయకులు ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా కాటిపల్లి వెంకట రమణ రెడ్డి మాట్లాడుతూ..ఉద్దెర మాటలు చెప్పి గద్దెనెక్కిన రేవంత్ రెడ్డి ఏడాది పాలనలో అన్ని వర్గాల ప్రజలకు ధోకా ఇచ్చారని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగస్తులకు చెల్లించాల్సిన బకాయిలను వెంటనే చెల్లించాలని డిమండ్ చేశారు. పోలీసులకు చెల్లించాల్సిన సరెండర్ లీవ్స్, టిఎ, డిఎ లు వెంటనే చెల్లించాలని తెలిపారు. చివరికి ఏళ్ళ తరబడి ప్రజా సేవ చేసి పదవి విరమణ పొందిన ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగస్తులకు కూడా ప్రభుత్వం బకాయి పడిందని అన్నారు. ఏడాది కాలంగా రైతులను, విద్యార్థులను, జర్నలిస్టులను, మహిళలనే కాదు చివరికి ఉద్యోగస్తులను




కూడా రేవంత్ ప్రభుత్వం మోసం చేస్తూ వస్తుందని అన్నారు. ఈ అసెంబ్లీ అయ్యే లోపు బకాయిలు చెల్లించకపోతే ఆమరణ నిరాహార దీక్ష చేస్తానని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి నరేందర్ రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ కుంటా లక్ష్మారెడ్డి, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ శ్రీకాంత్, పట్టణ అధ్యక్షుడు భరత్, కౌన్సిలర్ లు నరేందర్, శ్రీనివాస్, నాయకులు వేణు, సంధ్య, యాదమ్మ, హరిక, రవీందర్, భూపాల్ రెడ్డి, శ్రీధర్, అనిల్, సురేష్, బుమేష్, ప్రవీణ్, శ్రీకాంత్, ప్రతాప్, శ్రీనివాస్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ ట్రస్ట్ భవన్లో టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్రస్థాయి నాయకుల సమావేశం

**టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి పర్లపల్లి రవీందర్, డాక్టర్ బాలు.**

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

తెలుగుదేశం పార్టీ అనుబంధ విద్యార్థి విభాగం తెలుగు నాడు విద్యార్థి సమాఖ్య టీఎన్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఈ రోజు హైదరాబాదులోని ఎన్టీఆర్ ట్రస్ట్ భవన్లో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్లో ఉన్న ఫీజు బకాయిలకు సంబంధించిన సమావేశ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి విచ్చేసిన రాష్ట్ర అధ్యక్షులు,ప్రధాన కార్యదర్శి పర్లపల్లి రవీందర్,డాక్టర్ బాలు మాట్లాడుతూ ఫీజు బకాయిల పాపం టిఆర్ఎస్ ప్రభుత్వానిదేనని 8500 కోట్ల రూపాయలను సకాలంలో చెల్లించకపోవడం వలన విద్యార్థులు తీవ్రమైన ఇబ్బందులకు గురికావడం జరుగుతుందని పెండింగ్ ఫీజు బకాయిలను కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని అన్నారు.విద్యార్థులు వారి ఉన్నత విద్యా చదువుకోవడానికి కావలసిన సర్టిఫికెట్లను పొందలేక



ఇబ్బందులు పడుతున్నారని మరొకవైపు కళాశాలలోని అధ్యాపకులకు జీతాలను చెల్లించలేక కళాశాలలు ఆర్థిక ఇబ్బందులకు గురి కావడం జరుగుతుందని ఈ సమస్యను దృష్టిలో పెట్టుకొని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే ఫీజు బకాయిలను విడుదల చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర నాయకులు శివ,చందావత్ రమేష్ ఉప్పేరు సుభాన్,శివానంద గణేష్ జయచంద్ర,చీమ మహేష్,సురేష్ గుప్తాలతో పాటు అన్ని జిల్లాల టిఎన్ఎస్ఎఫ్ నాయకులు పాల్గొనడం జరిగింది.

## కొత్తగా ఒక్క పింఛన్, ఒక్క రేషన్ కార్డు ఇవ్వని ప్రభుత్వానికి సంబరాలు ఎందుకు?

- **ఒక్క లబ్దిదారుడికి కూడా సొంత ఇంటి కళ నెరవేర్చని కాంగ్రెస్ ప్రభుత్వం**
- **ఏడాది పాలన పూర్తిగా విఫలం అయ్యింది**
- **రాష్ట్రాన్ని అప్పుల ఊబి లోకి నెట్టేసింది**
- **ప్రతిపక్షాలను తిట్టడం తప్ప యాడాది కాలంగా రేవంత్ రెడ్డి చేసింది యేమి లేదు**

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

ఏడాది రేవంత్ రెడ్డి ప్రభుత్వ వైఫల్యాల పై కామారెడ్డిలో బైక్ ర్యాలీ సందర్భంగా బీజేపీ నాయకులు. బీజేపీ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు కామారెడ్డి నియోజకవర్గ పరిధిలోని బీజేపీ కార్యకర్తలు ఏడాది రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ పట్టణంలోని పురవిధుల గుండా బైక్ ర్యాలీ నిర్వహించడం జరిగింది.
సి.ఎస్.ఐ గ్రౌండ్ నుండి ప్రారంభం అయిన బైక్ ర్యాలీ కొత్త బస్ స్టాండు, నిజాం సాగర్ చౌరస్తా, కమాన్, స్టేషన్ రోడ్, పొట్టి శ్రీరాములు విగ్రహం, జేపిఎన్ విగ్రహం, పాంచ్ చౌరస్తా, పెద్దబజార్, ల మీదుగా దేవునిపల్లి వరకు కొనసాగింది. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ 6 గ్యారెంటీ లు అని చెప్పి అధికారంలోకి



వచ్చిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం 66 అబద్ధపు మాటలతో పబ్బం గడుపుతుంది తప్ప ప్రజాపాలన చేయటం లేదనీ అన్నారు. అధికారంలోకి వచ్చిన నాటి నుండి కొత్తగా ఒక్క పింఛన్, ఒక్క రేషన్ కార్డు ఇవ్వని ప్రభుత్వానికి సంబరాలు ఎందుకు అని ప్రశ్నించారు. ఒక్క లబ్దిదారుడికి కూడా సొంత ఇంటి కళ నెరవేర్చని కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ పాలన అంటే ఇదేనా నమూనా అని ప్రశ్నించారు. ఏడాది పాలన పూర్తిగా విఫలం అయ్యింది అని, రాష్ట్రాన్ని అప్పుల ఊబి లోకి నెట్టేసిందనీ అన్నారు. ప్రతిపక్షాలను తిట్టడం తప్ప యాడాది కాలంగా రేవంత్ రెడ్డి చేసింది యేమి లేదనీ అన్నారు.



## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

నీలగిరివార్త: డిసెంబర్ 06



పోచంరాలు తండా గ్రామం హవేలీ ఘన్పూర్ మండలం చెందిన మెగావత్ విట్టల్ మరియు అతని గ్రామానికి చెందిన రామావత్ దేవి సింగ్ తో కలిసి సెంట్రింగ్ పనుల నిమిత్తమై వారి గ్రామం నుండి ఎల్లారెడ్డి కి దేశం తో పాటు అతని బైక్ పై విట్టల్ తో కలిసి వస్తుండగా ఎల్లారెడ్డి మండల కేంద్రంలో లక్ష్మీ టాకీస్ వద్ద దేవి సింగ్ తన బైక్ను అతివేగంగా జాగ్రత్తగా నడిపి అదుపుతప్పి విట్టలను కింద పడ వేయగా తీవ్ర గాయాల పాలైన విట్టల్ ఎల్లారెడ్డి ఆసుపత్రిలో చనిపోయినాడు అని మృతుని కొడుకు అయిన రాజు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపినారు.

## కరెంట్ షాక్ తో మహిళ మృతి

నీలగిరివార్త: డిసెంబర్ 06



ఎల్లారెడ్డి మండలం సాతెల్లి గ్రామానికి చెందిన ఎరుకల లక్ష్మి స్నానం చేయడానికి ఇనుప రేకులతో వారి ఇంటి స్లాబ్ సలాకలకు తగిలించి కట్టిన బాత్రూం లో స్నానం చేస్తుండగా వారి ఇంటికి కరెంటు సప్లై చేసే సర్వీస్ వైరు ఇంటి స్లాబ్ సలాకులకు తగిలి రాపిడి వల్ల పై ఉన్న ప్లాస్టిక్ తొలగిపోవడంతో కరెంట్ ప్రవహించి అట్టి కరెంట్ షాక్ లక్ష్మికి తగలడంతో బాత్రూంలో పడిపోయినదని వెంటనే ఆమెను ఎల్లారెడ్డి గవర్నమెంట్ హాస్పిటల్ కి తరలించగా అక్కడ డాక్టర్ గారు పరిశీలించి అప్పటికే లక్ష్మి చనిపోయినదని ఇట్టి విషయమై లక్ష్మీ భర్త అయిన రవి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎల్లారెడ్డి పోలీసులు తెలిపారు.

## ఎస్సీ వర్గీకరణ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అమలు చేయాలి


**ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో కామారెడ్డి జిల్లా కేంద్రంలో బైక్ యాత్ర**



కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

ఎస్సీ వర్గీకరణ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో కామారెడ్డి జిల్లా కేంద్రంలో బైక్ యాత్ర నిర్వహించారు. ముందుగా డాక్టర్. బి.ఆర్. అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ కామారెడ్డి జిల్లా అధ్యక్షులు రూసేగం భూమయ్య తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి ఎస్సీ వర్గీకరణ వెంటనే అమలు చేయాలని కోరుతూ జిల్లా కేంద్రంలో సైకిల్ యాత్ర నిర్వహించడం జరిగిందని , కామారెడ్డి జిల్లా మొత్తం ప్రతి ప్రతి గ్రామ గ్రామ తిరుగుతూ ఎస్సీ వర్గీకరణ చేయాలని దళితులను ఐక్యం చేస్తూ ఎస్సీ వర్గీకరణ వెంటనే చేయాలని మాదిగ మాదిగ ఉపకులాలు అందరికీ తెలిసే విధంగా ఎస్సీ వర్గీకరణ చేస్తే మాదిగ మాదిగ ఉప కులాలు మన యొక్క ఉద్యోగాలు సాధించుకుంటామని ఎస్సీ ఉపకులాల వర్గాలకు తెలిసే విధంగా ఈ సైకిల్ యాత్ర ద్వారా తెలియడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ వివిధ మండలాల అధ్యక్షులు కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## జిల్లా పోలీస్ కార్యాలయంలో హెూమ్ గార్డ్ రైసింగ్ డే వేడుకలు



కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

జిల్లా పోలీస్ కార్యాలయంలో హెూంగార్డ్ రైసింగ్ డే వేడుకల్లో జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ఎఆర్ డిఎస్పి యాకూబ్ రెడ్డి పాల్గొని హెూంగార్డులు అందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు.
ఈ సందర్భంగా హెూమ్ గార్డు సంస్థ యందు జిల్లా వ్యాప్తంగా అత్యుత్తమ సేవలు చేసినందులకు గాను " ప్రశంసా పత్రములు" ఇచ్చి ప్రశంసించడం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా ఎఆర్ డిఎస్పీ మాట్లాడుతూ.. పోలీస్ శాఖలో ఒక భాగమై, పోలీసులతో సమానంగా నిరంతరం విధులు నిర్వర్తిస్తూ... హెూంగార్డు ఆఫీసర్స్ అందిస్తున్న సేవలు అమోఘమని అన్నారు. శాంతిభద్రతలు, ప్రజలకు రక్షణ కల్పించడంతో బాధ్యతయుతమైన సేవలు అందించడంతో పాటు తమిళనాడు, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్ , చత్తీస్గఢ్ రాష్ట్రాలలో ఎన్నికల బందోబస్తులో అప్పగించిన భాధ్యతలు నిబద్ధతతో నిర్వహించారని అన్నారు.నిత్యం క్రమ శిక్షణతో మెలుగుతూ పోలీసుల ప్రతిష్టను మరింత పెంచేలా విధులు నిర్వర్తించాలని సూచించారు. హెూంగార్డుల సంక్షేమానికి జిల్లా ఎస్పీ సూచనలు, సలహాల మేరకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ లు సంతోష్ కుమార్, నవీన్ కుమార్, కృష్ణ, ఆర్ఎస్ఐ లు మహేష్ , చంద్రశేకర్, మరియు జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్న హెూమ్ గార్డ్ లు పాల్గొన్నారు.

# జిల్లా జువెనైల్ జస్టిస్ బోర్డును ప్రారంభించిన జిల్లా జడ్జి వర ప్రసాద్



కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

కామారెడ్డి జిల్లాలో ఉన్నటువంటి బాల రక్షా బంధన్ ఆఫీస్ లో జిల్లా జువెనైల్ జస్టిస్ బోర్డును జిల్లా జడ్జి వర ప్రసాద్ ప్రారంభించడం జరిగింది. కామారెడ్డి జిల్లా ప్రారంభమైన తర్వాత మొట్టమొదటిసారిగా జువెనైల్ జస్టిస్ బోర్డును ప్రారంభించుకోవడం సంతోషకరమైన విషయం అని, చట్టంతో విభేదించబడిన పిల్లలకు ఈ కోర్టు ద్వారా న్యాయం చేకూరాలని కోరారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ జడ్జి లాల్ సింగ్ శ్రీనివాస్ నాయక్, డి ఎల్ ఎస్ ఏ సెక్రటరీ శ్రీమతి నాగరాణి, ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి సుధాకర్, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి దీక్ష, పబ్లిక్ ప్రాసక్యూటర్ అశోక్ శివరామ్,డి సి పి ఓ,డాక్టర్ స్రవంతి, శ్రీమతి స్వర్ణలత, సి డబ్ల్యూ సి మెంబర్, రమణ జేజేబి సోషల్ వర్కర్, కోర్టు సిబ్బంది,బాలరక్ష భవన్ సిబ్బంది, పోలీసు సిబ్బంది పాల్గొనడం జరిగింది.

# పోలీసుశాఖలో హోంగార్డుల సేవలు కీలకం ఎస్పీ అఖిల్ మహాజన్

## పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో ఘనంగా 62 వ హోంగార్డు ఆవిర్భావ దినోత్సవం



నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

పోలీసు శాఖలో హోంగార్డుల సేవలు కీలకమని జిల్లా ఎస్పీ కొనియాడారు 62 వ హోంగార్డు ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కారించుకొని జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా ఎస్పీ ముందుగా సాయుధ హోంగార్డు ప్లాటూన్ల నుంచి గౌరవ వందనం స్వీకరించారు అనంతరం కవాతు పరిశీలించారు ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ శాఖలో ఒక భాగమై పోలీసులతో సమానంగా నిరంతరం విధులు నిర్వర్తిస్తూన్నా హోంగార్డు ఆఫీసర్స్ అందిస్తున్న సేవలు అమోఘమని అన్నారు.సాధారణ విధులు మొదలు క్లిష్టతర విధుల వరకు అన్నింటా చక్కగా పనిచేస్తూ హోంగార్డు వ్యవస్థ పోలీస్ శాఖలో కీలకంగా మారిందని అన్నారు. శాంతిభద్రతలు ప్రజలకు రక్షణ కల్పించడంతో బాధ్యతయుతమైన సేవలు అందించడంతో పాటు తమిళనాడు, మహారాష్ట్ర మధ్యప్రదేశ్ తమిళనాడు రాష్ట్రాలలో ఎన్నికల బందోబస్తులో అప్పగించిన భాధ్యతలు నిబద్ధతతో నిర్వహించారని అన్నారు నిత్యం క్రమ శిక్షణతో మెలుగుతూ పోలీసుల ప్రతిష్టను మరింత పెంచేలా విధులు నిర్వర్తించాలని సూచించారు హోంగార్డుల సంక్షేమానికి అన్ని చర్యలు తీసుకుంటున్నామని హోంగార్డుల సంక్షేమాన్ని ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని ఉచిత మెగా వైద్య శిబిరాలు నిర్వహించడం జరిగిందని రాయితీతో కూడిన హెల్త్ కార్డ్స్ ఇవ్వడం జరిగిందన్నారు. హోంగార్డ్స్ వారి యొక్క కుటుంబాలపై దృష్టి సారించి తమ యొక్క పిల్లలను ఉన్నత చదువులు చదివించి ఉన్నత స్థాయిలో ఆఫీసర్లుగా తీర్చిదిద్దాలని ఆకాంక్షించారు.ఏదైనా సమస్యలు ఉంటే నేరుగా తన దృష్టికి తీసుక రావాలన్నారు ఈ కార్యక్రమంలో ఆర్.ఐలు రమేష్ మధుకర్ పోలీస్ సిబ్బంది హోమ్ గార్డ్స్ సిబ్బంది పాల్గొన్నారు.

# క్రీడాకారులకు ఎల్లవేళలా అండగా ఉంటా

## ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

క్రీడాకారులకు ఎల్లవేళలా అండగా ఉంటానని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ అన్నారు శుక్రవారం వేములవాడ పట్టణంలోని ఎస్ఆర్ఆర్ గ్రాండ్ హోటల్ లో నిర్వహించిన రాజన్న సిరిసిల్ల జిల్లా కబడ్డీ అసోసియేషన్ జనరల్ బాడీ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు వారు మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసంతో పాటు శారీరక దృఢత్వాన్ని తోడ్పాటు అందిస్తున్నాయని పేర్కొన్నారు వేములవాడ పట్టణ పరిధిలో క్రీడాకారుల కోసం త్వరలోనే ఇండోర్ స్టేడియం తో పాటు మరో క్రీడ మైదానాన్ని అందుబాటు లోకి తీసుకువచ్చేందుకు కృషి చేస్తానని తెలిపారు మన ప్రాంతంలో కబడ్డీ అంటే మొదటగా నూకలమర్రి సనుగుల గ్రామాలు వాలీబాల్ అంటే రుద్రంగి గుర్తోస్తుందని తెలిపారు త్వరలోనే మన ప్రాంతంలో కబడ్డీ వాలీబాల్ రాష్ట్ర స్థాయి పోటీలను నిర్వహించేందుకు కృషి చేస్తానని అన్నారు రాజకీయాలకతీతంగా పార్టీలకతీతంగా రాజన్న సిరిసిల్ల జిల్లా పరిధిలోని అన్ని వర్గాలను కలుపుకుంటూ రాజన్న సిరిసిల్ల జిల్లా కబడ్డీ అసోసియేషన్ ద్వారా మెరుగైన ఆటల పోటీలు నిర్వహించేందుకు కృషి చేస్తానని తెలిపారు రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు పెద్ద పీట వేస్తుందని అన్నారు యువకుల కోసం అనేక గ్రామాల్లో ఓపెన్ జిమ్లను ఇచ్చినట్లు తెలిపారు రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైన రాజన్న సిరిసిల్ల జిల్లా క్రీడాకారులను అభినందించారు ఈ కార్యక్రమంలో కబడ్డీ అసోసియేషన్ రాష్ట్ర అబ్జర్వర్ మల్లేష్ గౌడ్ ఒలంపిక్ అసోసియేషన్ అబ్జర్వర్ చిట్నేని సంపత్ రావు ఎన్నికల అధికారి లక్ష్మి నారాయణ కబడ్డీ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి సింగారపు తిరుపతి ఉపాధ్యక్షులు బొడ్డు రాములు ఆర్గనైసింగ్ సెక్రెటరీ ముస్కు మల్లారెడ్డి జాయింట్ సెక్రెటరీ ముస్తఫా సీనియర్ కబడ్డీ కోచ్ లు మల్లయ్య లక్ష్మినారాయణ బొడ్డు నారాయణ లు వివిధ మండలాల అధ్యక్షులు కార్యదర్శులు పాల్గొన్నారు .

# ఘనంగా ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేడ్కర్ వర్ధంతి



కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

కామారెడ్డి జిల్లా సదాశివనగర్ మండల్ ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి భూంపల్లి లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ సంఘం ఉపాధ్యక్షులు గిద్ద సురేష్ మాట్లాడుతూ ప్రపంచంలోనే మేధావి వర్గంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్. ఆయన వర్ధంతి సందర్భంగా ఆ మానీయుడికి ఘనమైన నివాళులు అర్పిస్తూ మరోసారి భారతదేశంలోనే అనగారిన వర్గాలకు బహుజనులకు ఆర్థికంగా సామాజికంగా రాజకీయ వెనుకబడిన వర్గాలకు ఆ మహానుభావుడు చేసిన కృషిని సాగిస్తూ మరొకసారి తని జ్ఞాపకాలను గుర్తు చేసుకుందాం చిన్నతనంలోనే చదువుకోవడానికి అనేక విధాలుగా అవమానాలకు గురై ప్రపంచంలోనే అత్యధికంగా డిగ్రీ పట్టాలు పొందినటువంటి ఉన్నత విద్యావంతుడు. భారతదేశ మూలవాసులకు దిశ నిర్దేశం చేసిన మార్గదర్శకుడు. బహుభాషా గోవిదుడు. భారతీయుల మధ్య ఉన్నటువంటి అంతరాలను తొలగించడానికి ప్రజాస్వామ్యమే సరైనదని నిర్ణయించి.ఏ ప్రభుత్వమైనా ప్రజల భాగస్వామ్యం ఉంటేనే అందరికీ సమన్యాయం జరుగుతదాన్ని ఉద్దేశంతో భారత రాజ్యాంగం అనేటువంటి ఒక గొప్ప కార్యాన్ని రచించడానికి అహర్నిశలు కృషిచేసి దేశంలోనే అన్ని వర్గాలు. అన్ని భాషలు వారికి సరిమైనా న్యాయం జరిగేటట్టుగా రాజ్యాంగం రచనలు చేపట్టి భావితరాల రాజకీయ పదవుల ద్వారానే తమ అశ్వత్వాన్ని కాపాడుకుంటూ సామాజిక హోదాను రాజకీయ పదవులను ఆర్థిక స్థితిగతులను మెరుగుపరచుకోవడానికి భారత రాజ్యాంగంలో సామాజిక న్యాయం అని అంశాన్ని చేర్చడం. నాయకుల నోటు ద్వారా కాకుండా ఓటు ద్వారా ఎన్నిక కాబడాలని గట్టిగా నమ్మిన నాయకుడు. ఆ మహానుభావుడికృషి వల్లనే నేడు సమాజంలో ఎంతో కొంత బహుజనుల తమ స్థితిగతులను మెరుగుపరుచుకోవడం జరిగిందని అంబేద్కర్ సంఘం ఉపాధ్యక్షులు గిద్ద సురేష్ అన్నారు ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఎలాంటి తప్పులు లేకుండా తుది ఓటరు జాబితాను సిద్ధం చేయాలి

## తెలంగాణ ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి




కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

ఎలాంటి తప్పులు లేకుండా ఫైనల్ ఓటరు జాబితాను సిద్ధం చేయాలని తెలంగాణ ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి అన్నారు. శుక్రవారం కామారెడ్డి కలెక్టరేట్ లో కలెక్టర్ తో కలిసి ఈఆర్ఓ లు, ఏఈఆర్ఓ లు, సూపర్వైజర్ లు, బూత్ స్థాయి అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, చివరి ఓటరు జాబితాలో ఎలాంటి పొరపాట్లు లేకుండా పారదర్శకంగా సిద్ధం చేయాలని అన్నారు. ప్రతీ సంవత్సరం భారత ఎన్నికల కమీషన్ ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతున్నదని, అందులో ఓటరు జాబితాలో మార్పులు, చేర్పులు, సవరణలు, ఫోటోల మార్పు వంటివి సరిచేయవచ్చుని తెలిపారు. ఓటరు జాబితాను పరిశుభ్రంగా తయారుచేయడానికి ఇది ఒక సువర్ణావకాశం అని తెలిపారు. ఇంటింటి వెరిఫికేషన్ ద్వారా జాబితాను సవరించవచ్చని తెలిపారు. బూత్ స్థాయి అధికారులు ఇంటింటి పరిశీలన చేయాలని, ఆ పరిశీలనలో ఓటరు స్థానికంగా ఉన్నారా, మరణించారా, శాశ్వతంగా వెళ్ళిపోయారా, తాత్కాలికంగా వెళ్ళారా, ఫోటో లో మార్పులు చేయాలా అనేవి పరిశీలన చేయాలని అన్నారు. సూపర్వైజర్ లు ఓటరు జాబితాలను పరిశీలించాలని, సహాయ ఎన్నికల రిటర్నింగ్ అధికారులు క్షేత్ర పరిశీలన చేయాలని తెలిపారు. అదేవిధంగా ఈ.ఆర్. ఒ.లు కూడా సూపర్ చెక్ చేయాలని అన్నారు. ఒకే కుటుంబంలోని వ్యక్తుల ఓట్లు ఒకే పోలింగ్ స్టేషన్ లో ఉండేవిధంగా పరిశీలించాలని తెలిపారు. ఎన్నికల కమీషన్ పర్యటనలో ఎలాంటి తప్పులు కనబడకుండా ప్యూరిఫై చేయాలని అన్నారు. రాజకీయ పార్టీల ప్రతినిధులతో వారం వారం సమావేశాలు నిర్వహించాలని, ఓటరు జాబితా సవరణలపై చర్చించాలని సూచించారు. బూత్ స్థాయి ఏజెంట్లను నియమించుకునే విధంగా రాజకీయ పార్టీల ప్రతినిధులకు తెలియజేయాలని అన్నారు. అట్టి విషయాన్ని ఆ సమావేశం మినిట్స్ లో నమోదు చేయాలని తెలిపారు.

ఏం.ఎల్.సి. గ్రాడ్యుయేట్, టీచర్స్ ఓటరు జాబితాలో అర్హత కలిగిన ప్రతీ ఒక్కరి పేరు నమోదు చేయాలని తెలిపారు. ప్రైవేటు కళాశాలల్లో నాన్ టీచింగ్ సిబ్బంది ఓటర్లుగా నమోదు చేయాలని తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ మాట్లాడుతూ, సూచనలు పాటించుటకు చర్యలు తీసుకొంటామని, తప్పులు లేకుండా ఓటరు జాబితాను తయారు చేస్తామని తెలిపారు. రాజకీయ పార్టీ ప్రతినిధులతో సమావేశాలు ఏర్పాటు చేస్తామని తెలిపారు. పాల్వంచ మండలం వాడీ గ్రామంలోని పోలింగ్ స్టేషన్ 46 బూత్ స్థాయి అధికారిని సేవలు సంతృప్తిగా ఉన్నందున భారత ఎన్నికల కమీషన్ అభినందించి బి.ఎల్.ఒ. ఈ – పత్రికలో ప్రచురించినందుకు నిమ్మల లీల ను శాలువాతో సన్మానించారు. అంతకుముందు రాజస్వ మండల అధికారి కార్యాలయంలో బూత్ స్థాయి అకారుల రికార్డు లను ప్రధాన అధికారి పరిశీలించారు.

ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు వి.విక్టర్, శ్రీనివాస్ రెడ్డి, ఆర్డీఓ లు రంగనాథ్ రావు, మన్నె ప్రభాకర్, తహసీల్దార్లు, ఎన్నికల విభాగం అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# అంబేడ్కర్ అడుగుజాడల్లో మోదిజి పాలన

- ఆయన కలల సాకారం కోసం బీజేపీ పాటు పడుతుంది
- రాజ్యంగ నిర్మాణంలో అబేడ్కర్ గారి పాత్ర వేళ కట్టలేనిది
- కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి



కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

భారతీయ జనతా పార్టీ కామారెడ్డి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన రాజ్యాంగ నిర్మాత డాక్టర్. బిఆర్. అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయం ముందు ఉన్న ఆ మహనీయుని విగ్రహానికి పూల మాల వేసి నివాళులు అర్పించిన కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ అడుగుజాడల్లో మోది జి పాలన కొనసాగుతుందని, ఆయన కలల సాకారం కోసం బీజేపీ పాటు పడుతుందనీ అన్నారు. ఎన్నో అవమానాలు,మరెన్నో ఛీత్కారాలు ఎదుర్కొన్న ఆయనకు అవే జీవిత పాఠాలు, అవరోధాలనే అందలం గా మార్చుకున్న మహనీయుడు భారతరత్న డాక్టర్ బిఆర్ అంబెడ్కర్ అని, భారతదేశాన్ని గణతంత్ర, ప్రజాస్వామిక రాజ్యంగా తీర్చిదిద్దేందుకు డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ అనుసరించిన కార్యాచరణ మహోన్నతమైనదనీ, ఎంతమంది ఎన్ని రకాలుగా ప్రలోభపెట్టినా విదేశీ మతాల వైపు కన్నెత్తి చూడని నిజమైన భారతీయతకు ఆయన నిలువెత్తు రూపం ఆయనఅని అన్నారు.

# నిబంధనలకు విరుద్ధంగా ఉన్న లె అవుట్‌లకు అనుమతులు ఉండవు

-- దేవునిపల్లి పరిధిలో హై టెన్షన్ వైర్ల కింద 83 ఫిట్ల రోడ్డు తప్పని సరిగా ఉండాలి
- లె అవుట్ లలో ఎక్కడ ఎలాంటి అవతవకలు ఉన్నా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలి
- కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి



కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

కామారెడ్డి పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేస్తున్న లే అవుట్ లలో ఉన్న సౌకర్యాలు, రోడ్డు, డ్రైనేజీ వంటి మౌలిక సదుపాయాలను పట్టణ టిపిఓ తో కలిసి కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి పరిశిలించడం జరిగింది.ఈ సందర్భంగా కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి మాట్లాడుతూ కామారెడ్డి పట్టణ పరిధిలో బృందావనం గార్డెన్స్ నుండి లింగాపూర్ దేవుని పల్లి తరక, ప్రభుత్వ డిగ్రీ కళాశాల వెనక నుండి కామారెడ్డి సబ్ స్టేషన్ వరకు ఉన్న అన్ని లె అవుట్ లను పరిశీలించడం జరిగిందనీ అన్నారు. నూతనంగా ఏర్పాటు చేసే లే అవుట్ యజమానులు ఇష్టా రాజ్యంగ ఏర్పాటు చేస్తే సహించేది లేదన్నారు. నిబంధనలకు విరుద్ధంగా ఉన్న లె అవుట్ లకు అనుమతులు ఉండవనీ అన్నారు. దేవునిపల్లి పరిధిలో హై టెన్షన్ వైర్ల కింద 83 ఫిట్ల రోడ్డు తప్పని సరిగా ఉండాలనీ హై టెన్షన్ వైర్ల కింద రెండు వైపులా 33 ఫిట్ల రోడ్డు తప్పని సరి అని అన్నారు. లె అవుట్ లలో ఎక్కడ ఎలాంటి అవతవకలు ఉన్నా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలనీ సూచించారు.



# పరిశుభ్రత కూడా ధర్మంలో ఒక భాగమే - విహెచ్పి రాష్ట్ర అధ్యక్షులు నరసింహమూర్తి



నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

దక్షిణ కాశీ అయిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారిని శుక్రవారం కుటుంబ సమేతంగా దర్శించుకున్న విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు నరసింహమూర్తి అనంతరం మీడియాతో మాట్లాడారు ఆలయ పరిసర ప్రాంతంలో అపరిశుభ్రము ప్లాస్టిక్ కవర్లు చూచి ఆగ్రహం వ్యక్తం చేశాడు ఆలయ పరిసర ప్రాంతాలు శుభ్రము కూడా ధర్మంలో ఒక భాగమైనని ఒక ప్రకటన చేశారు తెలంగాణలోని అతిపెద్ద దేవాలయమైన శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయంలో పరిశుభ్రతలకు పెద్దపీఠ ఇవ్వాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో గడప కిషోర్ రావు శ్రీపతి రాజు తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జీవితం ప్రతి ఒక్కరికి ఆదర్శమవ్వాలి



అశ్వాపురం, నీలగిరి వార్త :

భారత రాజ్యాంగ రూపకర్త బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి బాబా సాహెబ్ అవార్డు గ్రహీత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జీవితం అందరికీ ఆదర్శనీయమని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు, ఓరుగంటి బిక్షమయ్య కొనియాడారు. డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల కేంద్రంలోని కార్యాలయంలో శుక్రవారం పార్టీ మండల అధ్యక్షుడు ఓరుగంటి బిక్షమయ్య ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు .ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు మాట్లాడుతూ సామాజిక విప్లవ దార్శనికుడు, భారత రాజ్యాంగ రూపకర్త డాక్టర్ బీఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఆయనకు ఘన నివాళులు అర్పిస్తున్నామని, ఆయన స్ఫూర్తి ఎల్లవేళలా సమాజానికి మార్గదర్శకంగా నిలవాలని ఆయన జీవితం అందరికీ ఆదర్శనీయమని ఓరుగంటి బిక్షమయ్యపేర్కొన్నారు. రాజ్యాంగానికి బీటలు వేసిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అడుగుజాడలోనే ప్రతి ఒక్కరు నడవాలని, ఆయన ఆచరించిన రాజ్యాంగానే మనం నేటికీ అనుసరిస్తున్నామని, ప్రపంచవ్యాప్తంగా ఎంతోమందికి ఆయన స్ఫూర్తిగా నిలిచారని ఆ మహానుభావుడి స్ఫూర్తితో ఆయన జీవితమే సాధనగా ప్రతి ఒక్కరం మల్చుకుందామని ఓరుగంటి బిక్షమయ్య కోరారు. పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసమే వివిధ దేశాల రాజ్యాంగాలను పరిశీలించి మన దేశానికి అనువైన రాజ్యాంగాన్ని రచించారని అన్నారు. యువత రాజ్యాంగ నిర్మాతను ఆదర్శంగా తీసుకొని సమాజానికి ఉపయోగ పడే విధంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గాదే కేశవరెడ్డి,ఓరుగంటి రమేష్ బాబు,మాజీ సర్పంచ్ బట్ట సత్యనారాయణ, కందాల వెంకటరెడ్డి,శ్యామల కృష్ణారెడ్డి, లోడిగ నరసింహారావు, కంబాలపల్లి లింగయ్య,మట్టా వీరభద్రారెడ్డి,యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ గొల్లపల్లి నరేష్ కుమార్, మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఎస్కే మోసిన్,కుంజర్ జాన్,కలేటి వీరయ్య, తదితరులు పాల్గొన్నారు.

# భారతరత్న బిరుదాంకితుడు, విశ్వవిజ్ఞాని అంబేద్కర్‌కి ఘన నివాళి



అశ్వాపురం, నీలగిరి వార్త :

అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమాన్ని మొండికుంట లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో శుక్రవారం యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కమటం నరేష్ ఆద్వర్యం లో నిర్వహించారు. అంబేద్కర్ చిత్రపటానికి సీనియర్ నాయకులు కొండబత్తుల ఉపేందర్ పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కమటం నరేష్ మాట్లాడుతూ దేశ రాజ్యాంగ రూపకల్పన లో ప్రముఖపాత్ర పోషించిన విశ్వ విజ్ఞాని, భారతదేశ కీర్తి ప్రతిష్టలను ప్రపంచ నలుమూలల దాటేల చాటి చెప్పిన మహనీయుడు , అంటరానితనం,కులవివక్ష, కుల నిర్మూలన కోసం అహర్నిశలు శ్రమించిన సమరయోధుడు అంబేద్కర్ అని అన్నారు. నాయకులు అంబేద్కర్ గారి చిత్రపటానికి పూలు వేసి నివాళులు అర్పించి అనంతరం మౌనం పాటించారు. ఈ కార్యక్రమం లో తోట నాగయ్య,నర్సయ్య, కొప్పుల శ్రీనివాసరెడ్డి,పర్వత నరేష్,కొమరం శ్రీను, మస్కు వీరారెడ్డి,పగడాల మల్లారెడ్డి, నరసింహారెడ్డి,రామిడి రామిరెడ్డి,కృష్ణమూర్తి,చాతర్ల రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ ఇసుక దందా చేస్తున్న నకిలీ పత్రికా విలేఖరి అరెస్ట్

**తిరుమలయపాలెం/డిసెంబర్6/నీలగిరి వార్త:**
తిరుమలాయపాలెం మండలం ముజాహిద్ పురానికి చెందిన పుల్లూరు ప్రభాకర్ అలియాస్ కిరికిరి అను వ్యక్తి ( నిజం న్యూస్ ఆన్ లైన్ పేపర్ )పెట్టుకుని నేను పత్రికా విలేకరిని అని, పోలీస్ అధికారులు అందరూ నాకు తెలుసునని ట్రాక్టర్ వాళ్ళని బెదిరిస్తూ ఇసుక వ్యాపారం అక్రమంగా చేస్తూ పట్టుబడగా , అట్టి కేసులో అరెస్టు చేయడం జరిగింది. ఇలా విలేఖరి పేరు చెప్పి చట్ట వ్యతిరేక పనులు చేసిన వారిపై చట్టపరంగా కేసు నమోదు చేయడం జరుగుతుందన్నారు. కావున ఇలాంటి వారివల్ల అసలు పత్రికా విలేకరులు ఇబ్బందులకు గురి అవుతున్నారని. కాబట్టి ఎవరైనా, ఎంతటి వారైనా ఇలాంటి చట్ట వ్యతిరేక పనులను చేసినచో చట్ట ప్రకారం శిక్ష అర్హులైతారని స్థానిక ఎస్సై కూచిపూడి జగదీష్ ఓ ప్రకటన ద్వారా తెలిపారు.

# నిరుపేద ముస్లిం యువతి వివాహానికి రోటరీ ఆర్థిక సహాయం



**భద్రాచలం నీలగిరి వార్త :**
నిరుపేద కుటుంబానికి చెందిన ముస్లిం యువతీ వివాహానికి రోటరీ క్లబ్ ఆఫ్ భద్రాచలం ఆర్థిక సహకారం అందజేసింది. చర్ల గ్రామానికి చెందిన తస్లీమ్ ఫర్జాన్, జమాలుద్దీన్ ముస్లీమ్ దంపతుల కుమార్తె రిజ్వాన వివాహానికి సంబంధించి రోటరీ క్లబ్ భద్రాచలం రొటేరియన్స్ రూ.18వేలను శుక్రవారం భద్రాచలంలో జరిగిన ఓ కార్యక్రమంలో యువతి తల్లి ఫర్జానాకు నగదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ అధ్యక్షులు దారా బాలాజీ, కార్యదర్శి నూకల విద్యాసాగర్, రోటరి క్లబ్ మాజీ అధ్యక్షులు యశోద రాంబాబు, రోటరీ క్లబ్ వైస్ ప్రెసిడెంట్ షేక్ అజీమ్, ప్రోగ్రాం చైర్మన్ రొటేరియన్ తోటమళ్ళ బాలయోగి,సభ్యులు బందు.నరసింహ రావు, వెంకటస్వామి, రజిని పాల్గొన్నారు.

# భారత రాజ్యాంగంలోని ప్రాథమిక హక్కులకు భంగం కలగకుండా చూసుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే: పాయం రవి వర్మ



**భద్రాచలం నీలగిరి వార్త :**
అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా స్థానిక అంబేద్కర్ సెంటర్లో ఉన్న బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి ఆదివాసి సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పాయం రవివర్మ మాట్లాడుతూ భారత రాజ్యాంగంలో 5వ షెడ్యుల్ లో పొందుపరిచిన ప్రత్యేక నిబంధనలను అమలు పరచడంలో ప్రభుత్వాలు చిత్తశుద్ధితో వ్యవహరించాలని, ప్రాథమిక హక్కులకు ఎలాంటి భంగం కలగకుండా చర్యలు తీసుకోవాలని, ఇవి అమలు జరిగినప్పుడే బిఆర్ అంబేద్కర్ కి అసలైన నివాళి అని ఈ సందర్భంగా అన్నారు.ఈ కార్యక్రమంలో భద్రాచలం ఆదివాసి సమితి ముఖ్య సలహాదారు పూనెం వీరభద్రం, కొండరెడ్ల సంఘం వ్యవస్థాపక గౌరవ అధ్యక్షులు ముర్ల రమేష్ దొర, తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం భద్రాచలం పట్టణ అధ్యక్షులు కుంజ శ్రీను, నాయక పోడు సేవా సంఘం డివిజన్ నాయకులు జగ్గా పుల్లయ్య, భద్రాచలంఆదివాసిసమితిసీనియర్నాయకులు చిచ్చడి సత్యనారాయణమూర్తి పాల్గొన్నారు.

# బి ఆర్ ఎస్ ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ 68వ వర్ధంతి



**భద్రాచలం నీలగిరి వార్త :**
భారత రాజ్యాంగ నిర్మాత డాఎం బాబా సాహెబ్ అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు .ఈ సందర్భంగా భద్రాచలం నియోజకవర్గ నాయకులు మానే రామకృష్ణ మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయ సాధన కోసం బిఆర్ఎస్ పార్టీ పనిచేస్తుందని, దేశ చరిత్రలోనే కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్ర సచివాలయానికి 156 అడుగులు అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేసిన ఘనత కేసిఆర్ దే నని, అంబేద్కర్ ఆశయాల సాధన కోసం కెసిఆర్ 10 సంవత్సరాల పరిపాలనలో దళితులకు, గిరిజనులకు, ముస్లిం మైనారిటీలకు వెనుకబడిన తరగతుల ప్రజలకు అభివృద్ధి సంక్షేమ పథకాలు అందజేసారని అన్నారు.ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డి ప్రభుత్వం కళ్ళబొల్లి మాటలు చెప్పి అధికారానికి వచ్చిన తర్వాత అన్ని వర్గాల ప్రజలను నట్టేట్టా ముంచుతున్నారని అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ, కాంగ్రెస్ పార్టీ ఏదైతే ఎన్నికలలో ఇచ్చిన హామీలను అమలు చేసేంతవరకు ప్రజల పక్షాన ఉండి పోరాటం చేస్తూనే ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కోటగిరి ప్రబోధ్ కుమార్, తుమ్మలపల్లి ధనేశ్వరరావు, ప్రేమ్ కుమార్, బత్తుల నరసింహారావు, అంబటి కర్ర కృష్ణ, గుంజా ఏడుకొండలు , అయినాల రామకృష్ణ, పసుపులేటి రమేష్, నానిపల్లి శ్రీను, యువజన విద్యార్థి మండల సంఘ నాయకులు, బద్ది బాబి, డానియల్ ప్రదీప్,అంబటి కర్ర రవివర్మ, కొలిపాక శివ, గోళ్ళ గణేష్, రాహుల్, సోంపాక మధులు పాల్గొన్నారు.

# న్యూ లైఫ్ క్లినిక్,డయాగ్నోస్టిక్స్ సెంటర్ ప్రారంభం

**రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన డాక్టర్ కోట రాంబాబు**

**పి ఎ సి ఎస్ చైర్మన్ చావా వేణుగోపాలకృష్ణ.**

**కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బెల్లం శ్రీనివాస్**



**తిరుమలాయపాలెం/ డిసెంబర్6/నీలగిరి వార్త:**
తిరుమలాయపాలెం మండల కేంద్రంలోని ఏపీజీవిబీ బ్యాంక్ కాంప్లెక్స్ నందు, నూతనంగా ఏర్పాటు చేయడబడిన ఆర్ఆర్ఆర్ న్యూలైఫ్ క్లినిక్ అండ్ డయాగ్నోస్టిక్స్ ప్రైవేట్ ఆసుపత్రి ప్రారంభమైంది.ఆర్ఆర్ఆర్ మేనేజ్మెంట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ ఆసుపత్రిని శుక్రవారం డా.కోట రాంబాబు(ఎంఎస్ సర్జిన్), టీ.పాలెం పీఏసీఎస్ చైర్మన్ చావా వేణుగోపాల్ కృష్ణ,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బెల్లం శ్రీను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..పేద ప్రజలను దృష్టిలో ఉంచుకుని తక్కువధరలకే ఆరోగ్య పరీక్షలు చేయాలని ఆయన ఈ సందర్భంగా డయాగ్నస్టిక్ సెంటర్ నిర్వాహకులను కోరారు.నాణ్యమైన మందులు సేవలతో వ్యాపారాన్ని అభివృద్ధి చేసుకోవాలన్నారు. వినియోగదారులను చిరునవ్వుతో పలకరిస్తూ, వారి అభిమానాన్ని చూరగొనాలని సూచించారు.ఈ సందర్భంగా షాపు యజమానులకు శుభాకాంక్షలు తెలిపారు. పిఏసిఎస్ చైర్మన్ చావా వేణుగోపాలకృష్ణ మాట్లాడుతూ..గ్రామీణ ప్రాంతంలో ప్రజలకు సేవ చేస్తూ ఆర్థికంగా ఎదగాలని సూచించారు. అనంతరం ఖమ్మంపట్టణానికి వెళ్లాల్సిన అవసరం లేకుండా ఇక్కడే అన్ని రకాల పరీక్షలు నిర్వహించేలా అత్యాధునిక డయాగ్నస్టిక్ సెంటర్ను ప్రారంభించడం సంతోషదాయకమన్నారు.ఈ సెంటర్ నందు డా.కె. రాజేశ్ ఎండీ (ఏవైయూ),డా. సుప్రియ (ఎంబీబీఎస్) ద్వారా వైద్య సేవలు అందించబడతాయని, ప్రజలు ఈ యొక్క అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మేనేజ్మెంట్ తెలిపింది. అధికారులు ఎంపిఓ సూర్యనారాయణ, మీరా,నాయకులు కర్నాటి రాజేంద్రప్రసాద్, గద్దల వెంకటేశ్వర్లు, కొమ్ము శ్రీను, గద్దల విజయ్ మేనేజ్మెంట్. రాజేంద్రప్రసాద్, రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఘన నివాళి





**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

దేశంలోని అన్ని వర్గాల ప్రజల ఆశయాలు, ఆకాంక్షలు, హక్కులను అందించి రక్షణ కల్పించిన మహానుభావుడు డాక్టర్ బిఆర్. అంబేద్కర్ ని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు.
భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్బంగా హన్మకొండ అంబేద్కర్ సర్కిల్ లోని అంబేద్కర్ విగ్రహానికి ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి, కేఆర్ నాగరాజు తో కలిసి ఎమ్మెల్యే కడియం శ్రీహరి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశానికి గొప్ప రాజ్యాంగాన్ని అందించిన మహనీయుడు డాక్టర్ బిఆర్. అంబేద్కర్ ని తెలిపారు. దేశంలోని అన్ని వర్గాల ప్రజల ఆశలు, ఆశయాలు, ఆకాంక్షలు నెరవేరే విధంగా హక్కులను కల్పించి ప్రతీ ఒక్కరికి రక్షణ కల్పించారాని తెలిపారు. ఎంతో ముందు చూపుతో రాజ్యాంగంలో అన్ని అంశాలను పొందుపర్చిన గొప్ప జ్ఞానీ అంబేద్కర్ ని అన్నారు. శుక్రవారం ప్రతీ ఒక్కరం తల ఎత్తుకొని జీవించగలుగుతున్నాం అంటే అంబేద్కర్ రచించిన రాజ్యాంగం వల్లనే అని, అలాంటి రాజ్యాంగంపై ఇప్పుడు దాడి జరుగుతున్నదని అన్నారు. కులాల పేరిట, మతాల పేరిట విద్వేషాలు రెచ్చగొట్టాలని చూస్తున్నారని దానిని మనందరం ఐక్యమత్యంతో సమర్ధవంతంగా తిప్పికొట్టాలని సూచించారు. ప్రతీ ఒక్కరూ అంబేద్కర్ బాటలో పయనిస్తూ అయన ఆశయ సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు.

# ఆటో కార్మికులను ప్రభుత్వం ఆదుకోవాలి

**సిఐటియు కన్వీనర్ ఎంబీ నర్సారెడ్డి**

**బందు విజయవంతం కొరకు సిఐటియు ఆధ్వర్యంలో విస్తృత ప్రచారం**



**భద్రాచలం నీలగిరి వార్త :**
మహాలక్ష్మి పథకం ద్వారా ఆటో కార్మికులు ఉపాధి కోల్పోయే పరిస్థితి ఏర్పడ్డ నేపథ్యంలో ఆటో కార్మికులకు కూడా ప్రభుత్వం అండగా నిలవాలని సిఐటియు పట్టణ కన్ను ఎంబీ నర్సారెడ్డి కోరారు. ఆటో కార్మికుల సమస్యల పరిష్కారం కొరకు నేడు జరిగే ఆటోల బంద్ విజయవంతం చేయాలని కోరుతూ సిఐటియు ఆధ్వర్యంలో పట్టణంలోని వివిధ ఆటో స్టాండ్ ల వద్ద ప్రచారం నిర్వహించారు. సందర్భంగా ఆటో కార్మికులను ఉద్దేశించి సీఐటీయూ ఎంబి నర్సారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఆటోలు కిరాయిలు సరిగా లేక ఆర్థిక ఇబ్బందులు పడుతూ ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం మహాలక్ష్మి పథకం పేరుతో ఉచిత బస్సు ప్రయాణం ప్రవేశపెట్టిన నేపథ్యంలో ఆటో కార్మికులకు సంవత్సరానికి రు 12 వేలు ఇస్తామని హామీ ఇచ్చిందని, ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తయినప్పటికీ ఆ హామీని నేటి వరకు నెరవేర్చలేదని విమర్శించారు. ఆటో కార్మికులకు వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలని అన్ని సంఘాలు జేఏసీగా ఏర్పడి ఆందోళన పోరాటాలు చేసినా ఆనాడు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వం గాని ఇప్పుడు అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం గానీ వెల్ఫేర్ బోర్డు హామీ నెరవేర్చలేదని ఆరోపించారు. ఇప్పటికైనా పాలకులు వెల్ఫేర్ బోర్డు ఏర్పాటుకు కృషి చేయలని అన్నారు. ఆటో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం కార్మికులు రాష్ట్రవ్యాప్తంగా ఆటోల బంద్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని స్పష్టం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం ట్రాన్స్పోర్ట్ అధికారులు, ప్రభుత్వ అధికారులు ఆటో కార్మికుల బాధలను సమస్యలను అర్థం చేసుకొని వెంటనే వారి సమస్యలు పరిష్కరించాలని అలాగే ప్రజలు కూడా అర్థం చేసుకొని ఈ బందుకు సహకరించాలని నర్సారెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు పట్టణ నాయకులు, సంతోష్, లక్ష్మణ్ ,రామకృష్ణ ,తదితరులు పాల్గొన్నారు.

# శృంగేరి శారదా పీఠం మందిరం శిలాన్యాస పూజ



**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

**వరంగల్లో మరో అద్భుత దేవాలయం. ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి**

వరంగల్, డిసెంబర్ 6: చారిత్రక వెయ్యి స్తంభాల దేవాలయం, శ్రీ భద్రకాళి అమ్మవారు దేవాలయాల కు తోడు శృంగేరి శారదా పీఠం అనుగ్రహ ఆశీస్సులతో వరంగల్ మహానగరం అన్ని రంగాల్లో అభివృద్ధి చెంది ప్రజల సుఖ సంతోషాలతో వెలసిల్లుతారని వరంగల్ పశ్చిమ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. మరో రెండేళ్లలో శృంగేరి శారద పీఠం అద్భుతమైన దేవాలయం వరంగల్ చరిత్రలో నిలుస్తుందని ఆయన ఫ్ చెప్పారు. వరంగల్ నగరంలోని ఆటోనగర్ రోడ్ ప్రాంతీయ కంటి ఆసుపత్రి సమీపంలో ఉన్న వరంగల్ శ్రీ శృంగేరి శారదా పీఠం పునర్నిర్మాణం శిలాన్యాస పూజ శుక్రవారం శ్రీ శృంగేరి సాంప్రదాయ పద్ధతుల్లో అంగరంగ వైభవంగా జరిగింది. శృంగేరి శారదా పీఠం వరంగల్ ప్రధానార్చకులు శ్రీ సంగమేశ్వర జోషి పర్యవేక్షణలో శృంగేరి రుత్వికులు దేవాలయం పునర్నిర్మాణంకు వేదమంత్రాలు మధ్య శిలాన్యాసం పూజ చేశారు. అనంతరం ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ శృంగేరి శారద పీఠం దేవాలయం నిర్మాణంకు తన వంతు సహకారం అందజేస్తానని చెప్పారు. ఎమ్మెల్సీ బసవరాజు సారయ్య, బిజెపి జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్, రవీందర్ రావు తదితరులు శిలన్యాస పూజలో పాల్గొన్నారు.. నూతన ఆలయ నిర్మాణం నమూనా చిత్రం ప్రముఖులతో సహా భక్తులను ఆకట్టుకుంది. వరంగల్ మహానగరంలోని ప్రముఖులు, భక్తులు పెద్ద సంఖ్యలో ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.శంకర సేవా సమితి సభ్యులు రామారావు, దేవేందర్, కుమారస్వామి, రవీందర్, వెంకటేశ్వరరావు, భూపాల్, రాజేంద్రప్రసాద్, కళ్యాణి, సంధ్యారాణి తదితరులు భక్తులకు సేవలు అందించారు.

# అవినీతి వ్యతిరేక వారోత్సవాల ర్యాలీని ప్రారంభించిన వరంగల్ పోలీస్ కమిషనర్




**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**
తెలంగాణ అవినీతి నిరోధక శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 3వ తేది నుండి 9వ తారీకు వరకు నిర్వహిస్తున్న అవినీతి వ్యతిరేక వారోత్సవాలను పురస్కరించుకొని శుక్రవారం ఏర్పాటు చేసిన ర్యాలీ ని వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ప్రారంభించారు. హనుమకొండ జూనియర్ కాలేజీ నుండి హనుమకొండ చౌరస్తా వరకు ఈ ర్యాలీ ని నిర్వహించారు. విద్యార్థి దశ నుండి అవినీతిని వ్యతిరేకించాలని, లంచం తీసుకోవడం,ఇవ్వడం. నేరమని సిపి తెలిపారు. ఈ కార్యక్రమం సెంట్రల్ జోన్ డీసీపీ షేక్ సలీమా, ఏసీబి డి.ఎస్పీ సాంబయ్య, ఇన్స్ స్పెక్టర్ సట్ల రాజు తో కాలేజీ విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

# వోపా ఆధ్వర్యంలో జాయింట్ కమీషనర్ కు శుభాకాంక్షలు.



**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

రాష్ట్ర పన్నుల,వాణిజ్య శాఖ వరంగల్ ఉమ్మడి జిల్లా జాయింట్ కమిషనర్ గా బాధ్యతలు చేపట్టిన విశ్వబ్రాహ్మణ జాతీయులు రావుల శశిధర్ ను వరంగల్ ఉమ్మడి జిల్లా విశ్వబ్రాహ్మణ ఆఫీసియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ (వోపా) ముఖ్య సలహాదరు అకోజు సురేందర్ రావు ఆధ్వర్యంలో కలిసి శుభాకాంక్షలు తెలిపారు. శుక్రవారం హనుమకొండ హంటర్ రోడ్డులోని వరంగల్ డివిజన్ రాష్ట్ర పన్నుల,వాణిజ్య శాఖ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించిన శశిధర్ కు వోపా నాయకులు దుశ్శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపి అభినందించారు. ఈ కార్యక్రమంలో వోపా రాష్ట్ర సలహాదారులు,
తెలంగాణ రాష్ట్ర విశ్వ బ్రాహ్మణ విశ్వకర్మ మాతృ సంఘం ప్రధాన కార్యదర్శి చోల్లేటి కృష్ణమాచార్యులు, ఉమ్మడి జిల్లా వోపా అసోసియేట్ అధ్యక్షులు డాక్టర్ పొడిచెట్టి విష్ణువర్ధన్, ప్రధాన కార్యదర్శి మహేశ్వరం భిక్షపతి తదితరులు ఉన్నారు.

# ప్రజాపాలన అంటే ప్రతిపక్ష పార్టీ నేతలను అరెస్టు చేయడమేనా..!!

**వేములవాడలో బిఆర్ఎస్ నేతల ముందస్తు అరెస్ట్**

**నేతల అరెస్ట్ ను ఖండించిన మున్సిపల్ చైర్ పర్సన్ మాధవి, మాజీ జెడ్పిటిసి మ్యాకల రవి**





**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**
మాజీ మంత్రి సిద్దిపేట శాసనసభ్యులు హరీష్ రావు అరెస్టుకు వ్యతిరేకంగా బిఆర్ఎస్ నేతలు నిరసన కార్యక్రమాలు చేపడతారన్న సమాచారంతో వేములవాడ టౌన్ అర్బన్ రూరల్ బిఆర్ఎస్ నాయకులను శుక్రవారం ఉదయం పోలీసులు ముందస్తుగా అరెస్టు చేసి వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఎలాంటి సమాచారం ఇవ్వకుండా అరెస్టు చేయడం సరికాదని బిఆర్ఎస్ నాయకులు అరెస్టును ఖండించారు. అరెస్టు చేసిన వారిలో మున్సిపల్ చైర్ పర్సన్ రామతీర్థపు మాధవి రాజు మాజీ జడ్పిటిసి మ్యాకల రవి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గడ్డం హనుమాన్లు రూరల్ మండల అధ్యక్షులు గోస్కుల రవి బిఆర్ఎస్ యూత్ నాయకులు వెంగళ శ్రీకాంత్ కౌన్సిలర్ నిమ్మశెట్టి విజయ్ మర్రిపల్లి మాజీ సర్పంచ్ కటకం మల్లేశం తదితరులు ఉన్నారు.